# తొలి అక్షరం

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 189 పేజీలు - 8 సోమవారం 02 జూన్ 2025





## నేటి నుంచి రిజిస్ట్రేషన్లకు స్లాట్ బుకింగ్

- రిజిస్ట్రేషన్లలో ఏఐ సాంకేతికత
- అందుబాటులోకి 82476 23578 'మేధా' వాట్సాప్ నంబర్

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 01:** భూముల రిజిస్ట్రేషన్లకు సంబంధించి 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానం అమలుకానున్నది. ఇప్పటికే పైలట్ ప్రాజెక్టు నిర్వహించగా సోమవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేందుకు రిజిస్ట్రేషన్ల శాఖ చర్యలు చేపట్టింది. రిజిస్ట్రేషన్లలో ఏఐ సాంకేతికతను కూడా వినియోగించనున్నారు.

# నేటి నుంచి రాజీవ్ యువ వికాసం

**- జూన్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు**




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 01:** తెలంగాణలో రాజీవ్ యువ వికాసం స్కీమ్‌లో భాగంగా జూన్ 2 వ తేదీ నుంచి 9వ తేదీ వరకు మంత్రులు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులకు రుణ మంజూరు పత్రాలు అందించనున్నారు. పెట్టుబడి సాయం లేక వెనుకబడిన లక్షలాది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువకులకు అండగా నిలిచేందుకు రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టింది.. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 2న రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారం భించనున్నారు. ఈ పథకంలో ఎంపికైన లబ్ధిదారులకు సోమవారం నుంచి రుణ మంజూరు పత్రాలు జారీచేయడానికి కాంగ్రెస్ సర్కార్ ఏర్పాట్లు చేసింది. ఈ ప్రక్రియను జూన్ 9వరకు కొనసాగించ నుంది. అలాగే జూన్ 10 నుంచి 15 వరకు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో వారికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. లబ్ధిదారులు ఎంచుకున్న రంగంలో వారికి నైపుణ్యాలు మెరు గుపరచడానికి ట్రైనింగ్ కూడా ఇవ్వ నున్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఆర్థిక చేయూతనందించి తమ కాళ్లపై తాము నిలబడేలా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు 2లో

# ముస్లిం ఓటు బ్యాంక్‌లపైనే ఆమె 'మమత'

**- బెంగాల్ బిజెపి భేటీలో అమిత్ షా**



**తొలి అక్షరం/కోల్‌కతా,జూన్ 01:** మమత బెనర్జీ యధావిధిగా మైనార్టీలను మచ్చిక చేసుకునేందుకు ఆపరేషన్ సిందూర్‌ను అదే పనిగా వ్యతిరేకిస్తున్నారని హోం మంత్రి అమిత్ షా విమర్శించారు. దేశ భద్రత విషయం అయిన సిందూర్‌పై కూడా మమత తన వైఖరిని చాటుకుని దిగజారారని వ్యాఖ్యానించారు. ఆదివారం ఆయన ఇక్కడ బిజెపి నేతలు, కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర బిజెపి ఏర్పాటు చేసిన ఈ సభలో వారికి కర్తవ్య బోధ చేశారు. మమత ఎప్పుడూ ముస్లిం ఓటు బ్యాంక్‌ల కోసం పాటుపడుతుంది. ఇందుకు ఎంతకైనా తెగిస్తుంది. ముర్షీదాబాద్‌లో ఇటీవలి ఘర్షణలు పూర్తిగా ఇక్కడి టిఎంసి రాష్ట్ర ప్రభుత్వ ప్రేరణతో సాగినవే అని ఆరోపించారు. వచ్చే ఏడాది ఇక్కడ జరిగే అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి పూర్తి స్థాయిలో సమాయత్తం కావల్సి ఉంది. టిఎంసి ప్రభుత్వం అధికారంలోకి రాకుండా చూడాల్సి ఉంది. ఇందుకు పార్టీ వర్గాలు పూర్తి స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లా ల్సి ఉంటుందని చెప్పారు. రెండు రోజుల క్రితమే ప్రధాని మోడీ బెంగాల్‌లో పర్యటించి వెళ్లారు. మమత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇక్కడ ఎన్నికల్లో ఆపరేషన్ బెంగాల్ వంటిది జరగాల్సిందే అని వ్యాఖ్యానించి వెళ్లారు. ఆపరేషన్ సిందూర్‌పై మమతకు , కేంద్రానికి మధ్య తీవ్రస్థాయి వివాదం సాగుతోంది. మోడీ ప్రభుత్వం రాజకీయ లబ్ధికే ఈ ఆపరేషన్‌కు దిగిందని, వాస్తవాలు కప్పిపుచ్చిందని మమత బెనర్జీ ఆరోపిస్తూ వచ్చారు.




## హైదరాబాద్ అంటే నాకు చాలా ఇష్టం: ఓపల్ సుచాత

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 01:** హైదరాబాద్ అంటే తనకు చాలా ఇష్టమని మిస్ వరల్డ్ విజేత ఓపల్ సుచాత అన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ..మిస్ వరల్డ్ కావాలన్నది తన కల అని చెప్పింది. "ఇన్నాళ్లకు నా కల నెరవేరింది. తెలంగాణ ఆతిథ్యం బాగుంది. ఇక్కడ చౌమహల్లా ప్యాలెస్, పిల్లలమర్రి చాలా బాగున్నాయి. ఓపల్ ఫర్ హర్ ప్రాజెక్టు కోసం మరింత కృషి చేస్తా" అని

వివరాలు 2లో

## తెలంగాణ ప్రజలకు కేసీఆర్ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు..




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 01:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీఆర్ ఎస్ పార్టీ అధినేత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను అభివృద్ధి చేసుకున్నాం. అనతి కాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుకొన్నాం. తెలంగాణ మరింత ప్రగతిని సాధించాలి. సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలి. ప్రజల జీవన విధానం గుణాత్మకంగా సాగే దిశగా ప్రభుత్వం పాలన ఉండాలి అని కేసీఆర్ పేర్కొన్నారు. శాంతియుతంగా పార్లమెంటరీ పంథాలో కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించుకున్నామని, ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను స్వయం పాలనలో అభివృద్ధి చేసుకున్నామని కేసీఆర్ తెలిపారు. సకల జనుల సంక్షేమాన్ని కొనసాగిస్తూ, సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూ, పదేండ్ల అనతికాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుకున్నామని కేసీఆర్ వివరించారు.

వివరాలు 2లో

## విజయవంతంగా ముగిసిన కెటిఆర్ యుకె పర్యటన

- బిఆర్ఎస్ హయాంలోని తెలంగాణ సక్సెస్ స్టోరీని
- ఇంగ్లాండ్ గడ్డపై అద్భుతంగా వివరించిన కెటిఆర్
- లండన్ నుంచి అమెరికా డల్లాస్‌కి పయనం
- డల్లాస్‌లో కెటిఆర్‌కు ఘన స్వాగతం పలికిన ఎన్ఆర్ఐలు




**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 01:** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి. రామారావు యుకె పర్యటన విజయవంతంగా ముగిసింది. ఇంగ్లాండ్ గడ్డపై తెలంగాణ విజయ గాథను కెటిఆర్ అద్భుతంగా వినిపించారు. అధికారం కంటే పుట్టిన గడ్డ మీదనే తనకు మమకారం ఉంటుందని ఈ పర్యటనలో సమున్నతంగా చాటారు. ఈ నెల 27న యుకెలో అడుగుపెట్టిన కెటిఆర్‌కు స్వాగతం పలకడానికి తెలంగాణ ఎన్.ఆర్.ఐలు భారీగా తరలివచ్చారు. కెటిఆర్ మాస్కులు ధరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. గుండె సంబంధిత ఆపరేషన్ తరువాత కోలుకుంటున్న

వివరాలు 2లో

## టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా మల్లు రవి బాధ్యతల స్వీకరణ

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 01:** టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా నాగర్‌కర్నూలు ఎంపీ మల్లు రవి బాధ్యతలు స్వీకరించారు. ఈరోజు (ఆదివారం) సాయంత్రం గాంధీభవన్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో పూర్వ చైర్మన్ జి చిన్నారెడ్డి నుంచి ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీలు బలరాం నాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి (మహబూబ్‌నగర్), వంశీ కృష్ణ (అచ్చంపేట), వీర్లపల్లి శంకరయ్య (షాద్‌నగర్) , రాజేష్‌రెడ్డి ( నాగర్ కర్నూల్) మేఘారెడ్డి (వనపర్తి), కసిరెడ్డి నారాయణ రెడ్డి (కల్వకుర్తి ), శ్రీహరి ముదిరాజ్ (మక్తల్), మలరెడ్డి రంగారెడ్డి (ఇబ్రహీంపట్నం) శుభాకాంక్షలు తెలియజేశారు. టీపీసీసీ క్రమ శిక్షణా కమిటీ చైర్మన్‌గా నియమితులైన తర్వాత తొలిసారి ఢిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఎంపీ మల్లు రవికి శంషాబాద్ విమానాశ్రయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి భారీ కాన్వాయ్‌లో టాప్‌లేని కారులో ఊరేగింపుగా గాంధీభవన్ చేరుకున్నారు. గాంధీభవన్ వద్ద కూడా కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. బాణసంచా కాల్చుతూ డప్పులు వాయిస్తూ నృత్యాలు చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.





## తెలంగాణలో ఐదురోజులు మోస్తరు వానలు..!

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 01:** తెలంగాణలో రాగల ఐదురోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆదివారం కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని పేర్కొంది.

వివరాలు 2లో

## రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవం సీఎం రేవంత్ శుభాకాంక్షలు



**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 01:** జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు జరుపుకుంటున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కలిసికట్టుగా పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం పదకొండేళ్ళు పూర్తయి పన్నెండో సంవత్సరంలో అడుగుపెడుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటంలో ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. ఏళ్లకేళ్లుగా సాగిన తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకున్న కవులు, కళాకారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, మేధావులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రాజకీయ పార్టీల నాయకులందరికీ ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రైజింగ్ నినాదంతో రాష్ట్ర ఆర్థిక వృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి ప్రతిన బూనారు. అన్ని రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచేలా సరికొత్త విధానాలతో.. భవిష్యత్తు ప్రణాళికలు రూపొందిస్తామని అన్నారు.

## నేటి నుంచి రాజీవ్ యువ వికాసం

(మొదటి పేజీ తరువాయి)

రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకురాగా.. ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా యువతి, యువకుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించింది. 16.22 లక్షల మంది తమ వ్యాపార ఆలోచనలకు రూపం ఇచ్చేందుకు సబ్సీడీతో కూడిన పెట్టుబడి సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ ఏడాదికి ఈ పథకం కింద 5 లక్షల మంది అర్హులను ప్రభుత్వం ఎంపిక చేయనుంది. దీని కోసం రూ.6వేల 2వందల 50 కోట్ల నిధులను కేటాయించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో జూన్ 2న రూ.లక్షలోపు యూనిట్లకు ప్రొసీడింగ్స్ ఇవ్వాలని నిర్ణయించింది. రూ.50 వేల వరకు వంద శాతం, రూ.లక్ష వరకు 90 శాతం, రూ.2 లక్షల వరకు 80 శాతం, రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ కింద రుణాలు మంజూరు చేయనున్నారు.

## హైదరాబాద్ అంటే నాకు చాలా ఇష్టం: ఓపల్ సుచాత

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ సుందరి ఓపల్ సుచాత పేర్కొన్నారు.కాగా, శనివారం హైదరాబాద్ లోని హైటెక్స్ లో జరిగిన 72వ మిస్ వరల్డ్ 2025 పోటీల్లో థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్ ప్రపంచ సుందరి కిరీటాన్ని కైవసం చేసుకుంది. మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా చేతుల మీదుగా ఓపల్ సుచాత ధరించారు. ఈ పోటీల్లో 1వ రన్నర్ అప్‌గా ఇథియోపియా, 2వ రన్నర్ అప్ మిస్ పోలాండ్, 3వ రన్నర్ అప్‌గా మిస్ మార్టినిక్ నిలిచారు. మిస్ వరల్డ్ గా ఎంపికైన సుచాతకు రూ.8.5 కోట్ల ప్రైజ్ మనీ అందజేస్తారు.

## తెలంగాణ ప్రజలకు కేసీఆర్ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు..

(మొదటి పేజీ తరువాయి)

అదే స్పూర్తిని కొనసాగిస్తూ, అన్ని వర్గాల ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా సాగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకొని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేసీఆర్ సూచించారు. ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపాలని స్పష్టం చేశారు. తెలంగాణ మరింత ప్రగతిని సాధిస్తూ, పాడి పంటలతో వర్ధిల్లుతూ, రైతులు సబ్బండ కులాలు, సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలని కేసీఆర్ ఆకాంక్షించారు.

## తెలంగాణలో ఐదురోజులు మోస్తరు వానలు..!

(మొదటి పేజీ తరువాయి)

సోమవారం నుంచి గురువారం వరకు పలు జిల్లాల్లో 30 నుంచి 40 కిలోమీటర్ల వరకు ఈదురుగాలులు వీస్తాయని.. పలుచోట్ల ఈదురుగాలులు వీస్తాయని తెలిపింది. 6న కరీంనగర్, పెద్ద పల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు వీచే అవకాశాలున్నాయని వివరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

## బిజెపి తప్ప తెలంగాణను ఏ పార్టీ కాపాడలేదు: కిషన్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 01:** కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మరోసారి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలపై విమర్శల వర్షం కురిపించారు. దేశాభివృద్ధిపై చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్‌కు కిషన్‌రెడ్డి సవాల్ విసిరారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టాయని ఆయన మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి కేంద్రీకృతం జరిగిందని.. కాంగ్రెస్ ప్రభుత్వంలో అవినీతి వికేంద్రీకరణ జరుగుతోందన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానానికి డబ్బులు తెలంగాణ నుంచే వెళ్తున్నాయని పేర్కొన్నారు. బిజెపి తప్ప తెలంగాణను ఏ పార్టీ కాపాడలేదని ధీమా వ్యక్తం చేశారు.

## రష్యా ఎయిర్‌బేస్‌పై ఉక్రెయిన్ దాడులు

### - 40 విమానాలు ధ్వంసం ..సైబీరియా హిట్

**తొలి అక్షరం/కీవ్,జూన్ 01:** రష్యాలోని సైబీరియా ప్రాంతంలో ఉన్న రష్యా వైమానిక స్థావరంపై ఉక్రెయిన్ డ్రోన్లు ఆదివారం భీకర దాడికి దిగాయి. కనీసం 40 విమానాలు ధ్వంసం అయ్యాయి. అదును చూసుకుని , అత్యంత వ్యూహాత్మకంగా రష్యాపై ఉక్రెయిన్ ఎదురుదాడి జరిపింది. ఎయిర్‌బేస్‌పై మారుమూల ప్రాంతం నుంచి ఉక్రెయిన్ వైమానిక దాడి జరిపిందని ఇరుకుస్క్ ప్రాంత రష్యన్ గవర్నర్ నిర్ధారించారు. ఈ ప్రాంతంలోని శ్రిద్ని గ్రామం శివార్లలో సైనిక స్థావరం ఉంది.ఉక్రెయిన్‌కు చెందిన సెక్యూరిటీ సర్వీస్ (ఎస్‌బియు) ఈ భారీ స్థాయి సైనిక చర్యకు పాల్పడిందని, 40 కు పైగా యుద్ధ విమానాలు దెబ్బతిన్నాయని ఉక్రెయిన్ మీడియా తెలిపింది. రష్యాలోని మరికొన్ని లోతట్టు ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను కూడా ఎంచుకుని ఉక్రెయిన్ ఈ దాడికి పాల్పడింది. ఇటీవలి కాలంలో రష్యా కీవ్ ఇతర ప్రాంతాలపై భీకర స్థాయిలో డ్రోన్ల దాడులకు పాల్పడుతూ , ఉక్రెయిన్‌కు భారీ నష్టం కలిగిస్తోంది. ఈ దశలోనే ఉక్రెయిన్ తమ భూభాగానికి వేల మైళ్ల దూరపు మారుమూల రష్యన్ ప్రాంతాలను ఎంచుకుని దాడులకు దిగడం కీలక పరిణామం అయింది. పైగా సైబీరియా ప్రాంతంపై ఉక్రెయిన్ దాడి జరపడం ఇదే తొలిసారి.

## విజయవంతంగా ముగిసిన కెటిఆర్ యుకె పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

బిఆర్ఎస్ ఎన్.ఆర్.ఐ నాయకుడు, ఫిలిం డెవలప్ మెంట్ కార్పోరేషన్ మాజీ ఛైర్మెన్ అనిల్ ఇంటికి ఎయిర్ పోర్ట్ నుంచే నేరుగా వెళ్లి కెటిఆర్ ఆయనను పరామర్శిం చారు. మలిదశ ఉద్యమంలో దశాబ్దకాలం కాలం పాటు ఇంగ్లాండ్ గడ్డపై తెలంగాణవాదాన్ని వినిపించిన అనిల్‌ను ఆప్యాయంగా పలకరించి కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. 28 తేదీన బిఆర్ఎస్ ఎన్.ఆర్.ఐ కార్యవర్గం, సీనియర్ నేతలతో లండన్‌లో సమావేశమైన కెటిఆర్, పార్టీ చేపడుతున్న కార్యక్రమాలతో పాటు భవిష్యత్తులో నిర్వహించాల్సిన కార్యక్రమాల పైన చర్చించారు. 30వ తారీఖున బ్రిడ్జ్ ఇండియా వీక్ 2025 సదస్సులో ప్రధాన ఉపన్యాసం ఇచ్చిన కెటిఆర్,ఆర్థిక రంగాన్ని స్థిరమైన వృద్ధితో నడిపించడంలో ప్రపంచానికి తెలంగాణ ఎలా దిక్సూచీగా మారిందో అద్భుతంగా వివరించారు. మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ సంస్థలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పిడిఎస్ఎల్ సంస్థ నాలెడ్జ్ సెంటర్‌ను వార్విక్ యూనివర్సిటీలో మే 31 నాడు కెటిఆర్ ప్రారంభించారు. యుకె పర్యటన సందర్భంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు.**డలాస్‌లో కెటిఆర్‌కు ఘనస్వాగతం...** యుకె పర్యటన ముగించుకొని అమెరికాలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సంబరాలలో ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు కెటిఆర్ యుకె నుంచి అమెరికాలోని డల్లాస్‌కి బయలుదేరి వెళ్లారు. డాలస్‌కు చేరుకున్న కెటిఆర్‌కు బిఆర్ఎస్ ఎన్ఆర్ఐ యుఎస్ఎ విభాగం ప్రతినిధులతో తెలంగాణ ఎన్ఆర్ఐలు, పార్టీ ముఖ్యనాయకులు, మాజీ మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు.

# ఒకేసారి మూడు నెలల రేషన్ షురూ

- సన్నబియ్యం జోరు
- ప్రస్తుతం నెలకు 1.9 లక్షల టన్నుల డిమాండ్
- మూడు నెలలకు ఆరు లక్షల టన్నులు

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 01:** రాష్ట్రంలో తెల్ల రేషన్ కార్డుదారులకు మూడు నెలల రేషన్ సరుకులు ముందస్తుగానే అందనున్నాయి. జూన్, జూలై, ఆగస్టు నెలల కోటా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తు న్నారు. ఆదివారం నాడు రేషన్ షాపుల ద్వారా మూడు నెలల సన్నబియ్యం కోటాను పొందగలిగారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు జూన్ 1 నుంచి 30వ తేదీలోపు మూడు నెలల రేషన్ సరుకులు ఒకేసారి పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఉత్తరాదిలో అధికంగా గోధుమ దిగుబడి ఉన్నందున అక్కడి గొడౌన్స్ అన్నీ పూర్తిస్థాయిలో నిండిపోయి ఉన్నాయి. వాటిని ఖాళీ చేయడానికి సమయం పట్టే అవకాశం ఉన్నందున ఒకేసారి మూడునెలల సన్నబియ్యం సరఫరా చేయాలని కేంద్ర నిర్ణయం తీసుకుంది.**రాష్ట్రంలో ఆరు లక్షల టన్నుల బియ్యం అవసరం..** రాష్ట్రంలో దాదాపు 90లక్షల ఫుడ్ సెక్యూరిటీ కార్డులు(రేషన్ కార్డులు) ఉన్నాయి. వీటి కింద 2.85



కోట్ల మంది రేషన్ లబ్ధిదారులు ఉన్నారు. ఉచిత సన్నబియ్యం పథకం కింద రేషన్ కార్డులో ఉన్న ఒక్కొక్క లబ్దిదారుడికి ఆరు కిలోల బియ్యం ఇస్తున్నారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోలు, రాష్ట్ర ప్రభుత్వం ఒక కిలో చొప్పున వాటా ఉంటుంది. ప్రస్తుతం నెలకు దాదాపు 1.9 లక్షల టన్నుల బియ్యం పంపిణీ అవుతుంది.జూన్ ఒకటో తేదీ నుంచి తెల్ల రేషన్ కార్డు హోల్డర్లకు మూడు నెలలకు సరిపడే విధంగా సన్నబియ్యం ఇచ్చేందుకు సుమారు 6 లక్షల టన్నుల సన్న బియ్యం అవసరం అవుతుంది. మేరకు మండల స్థాయి స్టాక్ పాయింట్లకు, అక్కడి నుంచి డీలర్లకు సన్న బియ్యంతో పాటు గోధుమలు, చక్కెర సరఫరాకు ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ఆహార భద్రత కార్డుదారులకు ఒక్కొక్కరికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యం అందుతున్నది.ఇకపై మూడు నెలలకు కలిపి జూన్ నెల నుంచి ఒక్కొక్క లబ్దిదారుడికి 18 కిలోల సన్నబియ్యం పంపిణీ జరుగుతుంది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో జూన్, జూలై, ఆగస్టు కోటా బియ్యం పంపిణీ ప్రారంభమైంది. జిల్లాలో 34,535 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేసేందుకు కార్యాచరణను సిద్ధం చేశారు. జూన్, జూలై, ఆగస్టు నెలల కోటా బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తు న్నారు. కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు జూన్ 1 నుంచి 30వ తేదీలోపు పంపిణీ పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. **మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో..** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభమైంది. జిల్లాలో 619 రేషన్ దుకాణాల్లో జూన్ 1 నుంచి 30 వరకు రేషన్ దుకాణాలు తెరిచి బియ్యాన్ని పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఒక్కో దుకాణంలో 100 నుంచి 150 క్వింటాళ్ల బియ్యం నిల్వ చేసే సామర్థ్యం ఉందని, ప్రతి లబ్ధిదారుకు అందించే బాధ్యత తమదని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. జిల్లాలో 34,535 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని అందించేందుకు కార్యాచరణ చేపట్టింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో 5,37,810 రేషన్ కార్డులు ఉండగా 18,65,353 మంది లబ్ధిదారులు ఉన్నారు.

# జిహెచ్‌ఎంసిలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ

**ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లు రద్దు చేయాలి**

**అక్రమాలకు తావిస్తోన్న అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**సిఎం రేవంత్ రెడ్డికి ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత లేఖ**

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 01:** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి)లో మాన్ సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేసి వార్డుల వారీగా మళ్లీ టెండర్లు నిర్వహించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం సిఎం రేవంత్ రెడ్డికి ఆమె బహిరంగ లేఖ రాశారు. జిహెచ్‌ఎంసిలోని 150 డివిజన్లలో మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్‌స్టంట్ రిపేర్ టీమ్స్‌కు సంబంధించిన పనులు చేపట్టేందుకు పిలిచిన టెండర్లలో స్థానిక కాంట్రాక్టర్లకు నష్టం కలుగుతోందని లేఖలో పేర్కొన్నారు. ఈ పనులు చేపట్టేందుకు వినియోగించే వాహనాల్లో కొన్ని స్పెసిఫికేషన్స్ ఉండాలనే నిబంధనలు పెట్టారని ఆ స్పెసిఫికేషన్స్ ఉన్న వాహనాలను విక్రయించే డీలర్లు హైదరాబాద్‌లో ఇద్దరే ఉన్నారని వివరించారు.టెండర్లలో పాల్గొన్న స్థానిక కాంట్రాక్టర్లకు ఆయా డీలర్లు వాహనాలు సరఫరా చేసేందుకు సమ్మతి ఇవ్వకపోవడంతో వారు కర్ణాటక డీలర్ల నుంచి ఎంఒయు తీసుకొని టెండర్లలో పాల్గొన్నారని తెలిపారు. ఆ కాంట్రాక్టర్లు ఎంఒయుకు సంబంధించిన ఫిజికల్ కాపీలు సమర్పించడానికి





జిహెచ్‌ఎంసిలోని కొందరు అధికారులు తగినంత సమయం ఇవ్వడం లేదని.. మెడపైకి కత్తి పెట్టి కొన్ని గంటల వ్యవధిలోనే కాపీలు సమర్పించాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ఫిజికల్ కాపీలు సమర్పించలేదనే సాకు చూపించి స్థానిక కాంట్రాక్టర్లను టెండర్లలో డిస్ క్వాలిఫై చేసి తాము ముందే ఒప్పందం కుదుర్చుకున్న రెండు సంస్థలకు లబ్ధి చేకూర్చేలా కొందరు అధికారులు ప్రయత్నం చేస్తున్నారని ప్రచారంలో ఉన్నదని తెలిపారు. ఈ పనుల కోసం గతంలో వినియోగించిన వాహనాల ద్వారా రెండు, మూడు క్యూబిక్ మీటర్ల మెటీరియల్ తరలించే అవకాశం ఉండేదని, ఇప్పుడు జిహెచ్‌ఎంసి జారీ చేసిన టెండర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న స్పెసిఫికేషన్స్ ఒక విదేశీ కంపెనీకి చెందిన వాహనాలకు మాత్రమే ఉన్నదని పేర్కొన్నారు.ఆ వాహనాల్లో ఒక క్యూబిక్ మీటర్ మెటీరియల్ కూడా తరలించడం సాధ్యం కాదని మీడియాలో కథనాలు వచ్చాయన్నారు. కేవలం ఆ కారణంతోనే ఒక ఏడాదికి గతంలో అయ్యే వ్యయం రూ.5.40 కోట్లు అయ్యే వ్యయం రెట్టింపు కన్నా ఎక్కువగా పెరిగి రూ.11.25 కోట్లకు చేరిందని, అంటే ఏటా రూ. 5.85 కోట్ల ప్రజాధనం అధనంగా ఖర్చు చేయాల్సి ఉంటుందని తెలిపారు. మున్సిపల్ శాఖను ముఖ్యమంత్రి చూస్తున్నందున ఆ శాఖ పరిధిలోని జిహెచ్‌ఎంసి టెండర్లలో తెలంగాణ బిసి కాంట్రాక్టర్లకు అన్యాయం జరుగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. వెంటనే మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్స్, ఇన్ స్టంట్ రిపేర్ టీమ్స్ టెండర్లను రద్దు చేసి గతంలో మాదిరిగా వార్డుల వారీగా మళ్లీ టెండర్లు పిలిస్తే 150 మంది కాంట్రాక్టర్లకు ఉపాధి కలుగుతుందన్నారు. దీనికి విరుద్ధంగా సిహెచ్‌ఎంసి జోన్‌ల వారీగా టెండర్లు పిలవడంతో తొమ్మిది టెండర్లు మాత్రమే దాఖలు చేసే అవకాశం లభించిందని, ఆ తొమ్మిది టెండర్లను కూడా రెండు సంస్థలకే కట్టబెట్టే ప్రయత్నం జరుగుతోందని పేర్కొన్నారు. జిహెచ్‌ఎంసిలో టెండర్ల పేరుతో ప్రజాధనం దుర్వినియోగానికి ప్రయత్నిస్తోన్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎంఎల్‌సి కవిత డిమాండ్ చేశారు.

## ఈ నెల ఐదో తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం

**తొలి అక్షరం/హైదరాబాద్,జూన్ 01:** ఈ నెల 5న కేబినెట్ సమావేశం నిర్వహించి కీలక అంశాలను చర్చించాలని మంత్రుల సమావేశంలో నిర్ణయించారు. ఇవాళ ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ లో మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు.రాష్ట్ర అవతరణ వేడుకలు, ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ సదస్సులు, వాన కాలం పంటల సాగు సన్నద్ధత, రాజీవ్ యువ వికాసం అంశాలపై మంత్రులు అందించిన నివేదికపై సమావేశంలో చర్చించారు. మే 29, 30 తేదీలలో జిల్లాల్లో పర్యటించిన మంత్రులు ఈ నాలుగు అంశాలపై అధికారులతో సమీక్షలు నిర్వహించారు. అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లతో పాటు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తుది జాబితాలు, రెవిన్యూ సదస్సుల నిర్వహణ ఏర్పాట్లపై జిల్లాల వారీగా తయారు చేసిన నివేదికలపై సమావేశంలో వివరించారు.రాజీవ్ యువ వికాసానికి ఊహించినదానికంటే ఎక్కువ సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయని, అనర్హులకు యువ వికాసం అందకుండా చూడాలని పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని మంత్రులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద సంఖ్యలో వచ్చిన దరఖాస్తుల స్క్రీనింగ్ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి పరిశీలన తరువాతే అర్హుల జాబితాలను ప్రకటించాలని నిర్ణయించారు.మరింత లోతుగా విశ్లేషించి లబ్ది దారులను గుర్తించాలని నిర్ణయించాలన్నారు. ఒక్క అనర్హుడికి కూడా రాజీవ్ యువ వికాసం ద్వారా లబ్ధి చేకూరవద్దన్నారు. ఈ అంశంపై కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు.ఉద్యోగుల సమస్యలపై నియమించిన కమిటీకి సంబంధించి అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ఇప్పటికే నివేదిక అందించారు. ఆ నివేదికపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులకు వివరించారు. దీనిపై కేబినెట్ లో చర్చించి సమస్యల పరిష్కారంపై ఎలా ముందుకెళ్లాలో నిర్ణయం తీసుకోనున్నారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మంత్రులు అభినందించారు.

## పాలసీ వెల్లడికి తక్షణ పార్లమెంట్

- కేంద్రానికి కాంగ్రెస్ డిమాండ్ తీవ్రతరం



**తొలి అక్షరం/న్యూఢిల్లీ :జూన్ 01:** పార్లమెంట్ ప్రత్యేక సమావేశం నిర్వహించాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఇటీవల చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) అనిల్ చౌహాన్ మన సైనిక చర్యలపై కొన్ని విషయాలను ప్రస్తావించారు. మనం యుద్ధ విమానాలను పోగొట్టుకోవల్సి వచ్చిందని అంగీకరించారు. ఈ దశలో ఇక జాప్యం లేకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే పార్లమెంట్ సెషన్ కు పిలుపు ఇవ్వాల్సి ఉంది. దేశ సైనిక, విదేశాంగ పాలసీ వ్యూహాలపై పార్లమెంట్ ద్వారా జాతికి సరైన వివరణ ఇచ్చుకోవల్సిన బాధ్యత మోడీ ప్రభుత్వంపై ఉందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేష్ ఆదివారం డిమాండ్ చేశారు.ఆపరేషన్ సిందూర్ వాస్తవాలు జాతికి తెలియాల్సి ఉంది. భిన్న కథనాలతో ప్రజలలో గందరగోళానికి దారితీస్తుందని ఆయన తెలిపారు. ఇప్పుడు మన దేశ రక్షణ సన్నద్ధత, మన వ్యూహాలు ఏ విధంగా ఉన్నాయనేది ప్రజలకు తెలియాల్సి ఉంది. ఇందుకు పార్లమెంట్ సెషన్ అత్యవసరం అని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపక్షాలను ఈ కీలక విషయాలలో పరిగణనలోకి తీసుకుని వ్యవహరించడం మేలని హితవు పలికారు. జనరల్ అనిల్ చౌహాన్ సింగపూర్‌లో ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్న విషయాలు రక్షణ విషయంలో మన వైఫల్యాలను చాటుతున్నాయని రమేష్ ఆందోళన వ్యక్తం చేశారు. దేశ భద్రత విషయాలలో దాపరికాలతో ఇకపై పరిస్థితి మరింత దిగజారుతుందని , ఈ విషయం కేంద్రం గుర్తించాల్సి ఉందని అభిప్రాయపడ్డారు.



# ఘనంగా దాట్ల గ్రామంలో 3వ సంవత్సరం బొడ్రాయి పండుగ

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ) జూన్1:** దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలో ఆదివారం దాట్ల గ్రామ ఆధ్వర్యంలో ఘనంగా 3వ సంవత్సరం బొడ్రాయి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దాట్ల గ్రామ బేడ (బుడగ)జంగాల యువ నాయకులు వారితోపాటు నర్కుటి అబ్బ స్వామి ఆహ్వానం మేరకు తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి పస్తం సాంబ తో కలిసి బొడ్రాయి దేవతనీ దర్శించుకొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బొడ్రాయి దేవత అందర్నీ కాపాడాలని ఆ దేవత ఆశీస్సులు అందరి మీద ఉండాలని భగవంతుని కోరుకోవడం జరిగింది. అలాగే ప్రతి ఒక ఇంట్లో కుటుంబసం సభ్యులతో స్నేహ బంధువులతో ఆడబిడ్డ అల్లుళ్ళతో ప్రేమ అనురాగాలతో ఈ యొక్క పండుగను పిక్నిక్ లాగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో టేకి వెంకన్న,నర్కుటి గోపాల్, కిన్నెర సమ్మయ్య, టేకు సమ్మయ్య, టేకు జంపా,నర్కుటి పరశురాం, తుర్పాటి ఉప్పయ్య, పస్తం గజానంద్, మిరియాల వేంకన్న,నర్కుటి సాయి,నర్కుటి సాయి ప్రసాద్,నర్కుటి రాములు,నర్కుటి రమణ, కిన్నెర జీవసమ్మయ్య, పేర్ల సమ్మయ్య, టేకు జంపా, కొండపల్లి వెంకన్న, తూర్పాటి జీవ, తూర్పాటి సారయ్య,పస్తం శీను, తదితరులు పాల్గొన్నారు

# మరిపెడ నూతన కార్ యూనియన్ కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/మరిపెడ జూన్ 1:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం లోని తెలంగాణ కార్ ట్రావెల్స్ యూనియన్ సభ్యులు నూతనంగా ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఏకగ్రీవంగా మళ్లీ అధ్యక్షునిగా గుండగాని వెంకన్నను ఎన్నుకోవడం జరిగింది ఉప అధ్యక్షునిగా దొంతర బోయిన వెంకన్న గెలిచారు అదే విధంగా కోశాధికారిగా సురబోయిన ప్రవీణ్ కుమార్ గెలిచారు కార్యదర్శిగా పెసర కరుణాకర్ సలహాదారుడిగా గుగులోతు రవి నీ కమిటీలోకి తీసుకోవడం జరిగింది. వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కార్ యూనియన్ ని నమ్ముకునే జీవిస్తున్నాము ఎవరికి ఏ ఇబ్బంది అయినా ఒక కుటుంబం లాగా కలిసిమెలిసి ఉంటూ ఒకరికి ఒకరు చేదోడువాదోడుగా సహాయ సహకారాలు అందిస్తూ జీవిస్తున్నాము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ టాక్సి ను తగ్గించింది అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం కూడా మా టాక్సీ కార్మికుల విషయంలో పునర్ ఆలోచించాలి టాక్సీ తగ్గించాలి అన్నారు మా కమిటీ సభ్యులతో పాటు మా సభ్యుల అందరికీ గౌరవ అధ్యక్షునిగా గుండగాని వెంకన్న దోనేపెల్లి వెంకన్న ను నిర్ణయించడం జరిగింది అలాగే కమిటీ సభ్యులుగా ఐదుగురిని తీసుకోవడం జరిగింది వారు గూగులోత్ దస్రు నాయక్ బయ్య లింగయ్య గుండగాని వెంకన్న గూగులోత్ వీరన్న బోనగిరి శ్రీకాంత్ ను కమిటీలోకి తీసుకోవడం జరిగింది ఈ ఎన్నికకు కార్ యూనియన్ సభ్యులందరూ సహకరించారు వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

# బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావుకి షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం

● బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పరి గడ్డ తండా మాజీ సర్పంచ్ చందు నాయక్



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 01:** బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు మహబూబ్నగర్ జిల్లా రాజాపూర్ మండల్, అంజన్న తండా మాజీ జడ్పిటిసి మోహన్ నాయక్ విందు ఆహ్వాన మేరకు వెళుతున్న సమయంలో షాద్ నగర్ యమ్మీ బైపాస్ హెూటల్ యాదాద్రి గ్రాండ్ వద్ద షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఇందులో మాజీ మున్సిపాలిటీ వైచైర్మన్ నటరాజ్, ఎస్ సి/ఎస్ టి మాజీ కార్పొరేషన్ చైర్మన్ రాంబోల్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ నాయక్, మాజీ జెడ్పిటిసి వైస్ చైర్మన్ ఈట గణేష్, ఉప్పర గడ్డ తాండ మాజీ సర్పంచ్ చందు నాయక్,ఎస్ సి సేల్ సెక్రటరీ నర్సింగ్ రావు, బీసీ సెల్ నాయకులు విజయ్, లక్ష్మన్ నాయక్,చౌదర్ గూడా మండల్ టిఆర్ఎస్ నాయకులు మోతిలాల్ నాయక్, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 1:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు వ్యవసాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం ఆధ్వర్యంలో పంటల సాగులో నాణ్యమైన విత్తనం యొక్క పాత్రను గుర్తించి, జయశంకర్ వ్యవసాయ వర్సిటీ ఈ సంవత్సరం 'నాణ్యమైన విత్తనం-రైతన్నకు నేస్తం' అనే ఒక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టిందని, దానిలో భాగంగా గ్రామ గ్రామాన నాణ్యమైన విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ఎంపిక చేసిన రైతులకు కొద్ది మొత్తంలో పంపిణీ చేయబోతున్నామని డా. ఎస్. మాలతి, కార్యక్రమ సమన్వయకర్త, కృషి విజ్ఞాన కేంద్రం, మల్యాల మరియు విజయ నిర్మల, జిల్లా వ్యవసాయ అధికారిని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో వ్యవసాయ పరిశోధన స్థానాల ద్వారా ఉత్పత్తి చేయబడిన నాణ్యమైన విత్తనాన్ని ఎంపిక చేయబడిన ముగ్గురు నుండి ఐదుగురు అభ్యుదయ రైతులకు అందజేయబడుతుందని, ఈ పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు మరియు వ్యవసాయశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచన మేరకు జూన్ 2వ తేదీన ఈ వినూత్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించబడుతుందని తెలిపారు. ఈ నాణ్యమైన విత్తనాన్ని రైతులు సాగు చేసి తదుపరి పంట ద్వారా ఉత్పత్తియైన విత్తనాన్ని గ్రామంలో తోటి రైతులకి అందజేయాలి. ఎంపిక చేయబడిన రైతులకు విత్తనోత్పత్తిపై ఎప్పటికప్పుడు వ్యవసాయ శాస్త్రవేత్తలు మరియు వ్యవసాయ అధికారుల ద్వారా సలహాలు మరియు సూచనలు ఇవ్వడం ద్వారా రానున్న రెండు మూడు సంవత్సరాలలో ప్రతి గ్రామం విత్తన స్వయం సమృద్ధి సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం విత్తన భద్రతలో దేశంలోని మిగతా రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే ముఖ్య ఆశయమని తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో మన జిల్లా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుక ముఖ్య అతిథి జె. రాంచంద్రు నాయక్, ప్రభుత్వ విప్,టీజీఎల్ఏ, కలెక్టర్ అండ్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్‌ఇతర అతిథుల చేతుల మీదుగా ఈ కార్యక్రమం మొదలుకానున్నది.

# తెలంగాణ ప్రాచీన కళలకు ప్రోత్సాహం



● ఘనంగా మందఎచ్చుల కళాకారుల మహెూత్సవం

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),జూన్1:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ రాజీవ్ నగర్‌లోని పస్తం లక్ష్మణ్ ఇంటి వద్ద ఆదివారం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో శ్రీశ్రీశ్రీ గంగాదేవి మందఎచ్చుల కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మందహెచ్చుల కళాకారుల మహెూత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా బోనాల కోలాటం మరియు మందహెచ్చుల బృందం లు తమ కళలను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా మందఎచ్చుల కళాకారుల సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ...ప్రాచీన కళలకు ప్రాధాన్యతనిస్తూ తమకు అండగా నిలుస్తున్న రవీంద్ర భారతి సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మహెూత్సవం ద్వారా తెలంగాణ గ్రామీణ, ప్రాచీన కళలను ప్రోత్సహించడం పట్ల నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పస్తం యాకన్న,పస్తం నరసింహ, ఊర సంపత్,ఊర మత్స్యగిరి,ఊర మల్లేష్, ఊర అంజయ్య వంటి మందఎచ్చుల కళాకారులు పాల్గొన్నారు. బోనాల కోలాటంలో అనిత, రేణుక, స్వర్ణ, రమేష్ మాస్టర్, రాజు తదితరులు పాల్గొని కార్యక్రమానికి మరింత శోభను తీసుకొచ్చారు.

# 4న పతంజలి యోగా సెంటర్‌లో చదరంగం క్రీడా పోటీలు

● కేశంపేట మండల మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి దంపతులకు ప్రత్యేక ఆహ్వానం ● చదరంగం క్రీడా పోటీలకు విశాల శ్రవణ్ రెడ్డి దంపతులను ఆహ్వానించిన నిర్వాహకుడు వానరసి జగన్




**తొలి అక్షరం/షాద్ నగర్,జూన్ 01:** ఈ నెల 4వ తేదీన స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డులో శ్రీ సరస్వతి శిశు మందిర్ స్కూల్ ప్రక్కనగల పతంజలి యోగ సెంటర్ లో బాల బాలికలకు నిర్వహించనున్న చదరంగం క్రీడా పోటీలకు రావాలని క్రీడా పోటీల నిర్వాహకుడు, షాద్ నగర్ చెస్ అకాడమీ కోచ్ వానరసి జగన్, కేశంపేట మండలం మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి దంపతులను ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఆహ్వానం అందుకున్న మాజీ జడ్పిటిసి విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు సంతోషం వ్యక్తం చేస్తూ చదరంగం క్రీడల పోటీల నిర్వహణ వలన బాల బాలికలలోని అంతర్గత నైపుణ్యం, వారిలోని మానసిక స్థైర్యం, గెలవాలనే తపన, ఆటలపై అభిమానం, తోటి క్రీడాకారుల పట్ల సాన్నిహిత్య భావన పెరిగి సమాజంలో మంచి పౌరులుగా ఎదుగుతారని, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఉంటుందని అన్నారు.

# కొమ్మాయిగూడెం సిపిఐ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శిగా రేపాక లింగస్వామి

● సహాయ కార్యదర్శిగా పెండెం రవీందర్ ఏకగ్రీవం.....







**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 1:** కొమ్మాయిగూడెం సిపిఐ పార్టీ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శిగా రేపాక లింగస్వామి, సహాయ కార్యదర్శిగా పెండెం రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి. నర్సింహ్మ తెలిపారు... సిపిఐ పార్టీ కొమ్మాయిగూడెం గ్రామ 15 మహాసభ ఎర్ర రమేష్ ఇంటి ఆవరణలో ఆకిటి. శంకర్ అధ్యక్షతన జరిగిందని, ఈ మహాసభ కు ముఖ్య అతిథులుగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ, మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ లు హాజరై మాట్లాడుతూ సిపిఐ పార్టీని గ్రామగ్రామాన బలోపేతం చేయవలసిన అవసరం ఉందని, ఎందరో సిపిఐ కమ్యూనిస్టు యోధుల ప్రాణ,జీవిత త్యాగాల మూలంగా సిపిఐ పార్టీ ప్రజలకు ఎన్నో ఉపయోగపడే సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిందని, సిపిఐ పార్టీ పార్లమెంటులో ప్రజలకు అవసరమైన ఉపాధి కల్పించే హక్కుకై కొట్లాడి నేడు అమలవుతున్న ఉపాధి హామీ పథకాన్ని సాధించింది సిపిఐ పార్టీ మాత్రమే నని ఈ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టడానికి గాను కేంద్ర మంత్రి పదవిని సైతం ఇస్తామన్న త్యాగం చేసిందని అన్నారు... తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో రజాకార్లతో గెరిల్లా యుద్ధం చేసి 4000 మంది యువ కమ్యూనిస్టులు తమ ప్రాణాలను సైతం అర్పించారని కానీ నేడు తాము దేశభక్తులం అని చెప్పుకునే కొందరు మత విద్వేశాలు రెచ్చగొట్టి అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, నిజమైన దేశభక్తి అంటే ఏంటో కమ్యూనిస్టులంగా ఏనాడో నిరూపించామని, నిరూపిస్తూనే ఉన్నామని , ప్రజలకోసం , ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఏ త్యాగాల కోసమైనా ముందుండేది కమ్యూనిస్టులు మాత్రమేనని ప్రజలు గమనించాలని వారు ఈ సందర్భంగా ప్రస్తావించారు...ఈ మహాసభ లో కోశాధికారిగా ఎర్ర బిక్షపతిని, 6 గురిని కార్యవర్గసభ్యులుగా ఎన్నుకొన్నారని తెలియజేసారు, ఈ మహాసభలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు రచ్చ యాదగిరి, రెబ్బసు రాములు, ఆకిటి శంకర్, ఎర్ర కిరణ్, గిరుకల ఢిల్లిబాబు,ఎర్ర అందాలు, ఎర్ర. చక్రపాణి , కొత్త శ్యామ్, బండమీది కృష్ణయ్య, రుకుణమ్మ, తదితరులు పాల్గొన్నారు..




# పూల మొక్కను నాటిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య

**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి తన జన్మ గడ్డ మంద కృష్ణ మాదిగ. పద్మశ్రీ అవార్డు స్వీకరించి ఢిల్లీ నుండి వరంగల్ రైల్వే స్టేషన్ కు విచ్చేసిన శుభ సందర్భంలో నెక్కొండ మండలవాసి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య రైల్వే స్టేషన్ ప్రాంగణంలో నూరు వరాల పూల మొక్క ను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జాతీయ ప్రతినిధి దళిత రత్న కళ్ళపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ,ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు తడుగుల విజయ్ మాదిగ,ఎంఎస్పి పార్టీ నర్సంపేట నాయకులు మునిగే యాకూబ్, మాదాసి బాబు, గుండేటి వీరేష్ దామెర సుధాకర్బాలు, ఉప్పల సుమలత,పెద్దలు తదితరులు పాల్గొని మందకృష్ణ మాదిగ పద్మశ్రీ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# నాగర్ కర్నూలు ఎంపీ మల్లు రవికి ఘన స్వాగతం

● రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్‌గా ఎన్నిక ● ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి ఘనంగా స్వాగతించిన మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇబ్రహీం



**తొలి అక్షరం/షాద్ నగర్, జూన్ 01:** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి ని శంషాబాద్ విమానాశ్రయంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ తో కలిసి మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు మహ్మద్ ఇబ్రహీం ఘనంగా స్వాగతం పలికారు. బాబర్ అలీ ఖాన్ కృష్ణారెడ్డి , చెందితిరుపతి రెడ్డి, రఘు నాయక్, జంగయ్య, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆశీర్వదించిన కందిమల్ల గోపాల్ రెడ్డి



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 1:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన నోముల మహేందర్ కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి కాంగ్రెస్ యువ నాయకులుకందిమల్లగోపాల్‌రెడ్డిహాజరై చిన్నారులను ఆశీర్వదించినారు

# పెద్దమ్మతల్లి గుడికి విరాళం అందించిన మనసున్న మహారాజు.

- మాజీ సొసైటీ చైర్మన్ బండ సత్యనారాయణ రెడ్డి

**తొలి అక్షరం/నెక్కొండ జూన్ 1:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని సూరిపల్లి గ్రామంలో ముదిరాజుల కుల దైవంగా మొక్కే పెద్దమ్మ తల్లి గుడి కి 25000/-విరాళం ఇచ్చిన బి,ఆర్,యస్ పార్టీ నాయకులు మాజీ సొసైటీ చైర్మన్ బండ సత్యనారాయణ రెడ్డి. ఈ సందర్భంగా సూరిపల్లి ముదిరాజ్ కుల సంఘ పెద్దలు నాయకులు పిట్టల కొమ్మాలు,సింగారపు రంజిత్, చట్టబోయిన సారయ్య, గిల్లె రాజేష్,పిట్టల ప్రభు, గ్రామ ముదిరాజ్ సంఘ పెద్దలు పాల్గొన్నారు.







## బొడ్రాయి పండుగ వార్షికోత్సవంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 1:** రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి పండుగ వార్షికోత్సవంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు టిఆర్ఎస్ గ్రామ కార్యకర్తలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం




**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 1:** నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ముఖ్యమంత్రి ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ శాఖలో పదవి విరమణ పొందిన మోలుగురి బందయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు పట్టణ కేంద్రానికి చెందిన మోలుగురి బందయ్య గౌడ్ అలియాస్ నరసయ్య గౌడ్ విద్యుత్ శాఖలో 23 ఏళ్లపాటు వివిధ హోదాలలో సేవలు అందించి ఆదివారం రోజు పదవి విరమణ పొందిన సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు తౌర్ర విష్ణు నేత,నర్సయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## దోతీ ఫంక్షన్ బోడ్రాయి పండుగ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం రోజున ఆలేరు మండలం కొలనుపాక గ్రామానికి చెందిన కోటగిరి సత్యం గౌడ్ కుమారుల దోతీ ఫంక్షన్లో పాల్గొని పిల్లలను ఆశీర్వదించిన అనంతరం బొమ్మలరామారం మండలం హాజీపూర్ గ్రామంలో బొడ్రాయి పండుగ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వీరివెంటా మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

- జిల్లా అంతట సామాజిక సేవా కార్యక్రమాలు
- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్01:** బడుగు బలహీన వర్గాల పేదల మైనార్టీల ఆశాజ్యోతి తెలంగాణ ఉద్యమ సారధి మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్సీ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల్లో కాంగ్రెస్ పార్టీ అభిమానులు భారీ కేక్ కట్ చేసి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహణలో భాగంగా పండ్ల పంపిణీ దేవాలయాల్లో పూజలు నిర్వహించి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పేదలకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. పేద రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేసి వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధనలో తన రాజకీయ జీవితాన్ని పార్లమెంటులో ధారపోసి తెలంగాణ సాధించిన రథసారదని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కార్మికులు కర్షకులు రైతులు ఆపదలో ఉన్న ప్రజలకు తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి అనేక ఆర్థిక సహాయాలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన మానవతా వాదని అన్నారు. భువనగిరి పార్లమెంటు సభ్యులుగా, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీగా, మునుగోడు ఎమ్మెల్యేగా అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి సంక్షేమం కోసము నిరంతర కృషి చేస్తున్న నాయకుడని అన్నారు. మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి రాష్ట్ర మంత్రివర్గంలో సముచిత స్థానం కలగాలని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయురారోగ్యాలతో వారి కుటుంబ సభ్యులు నిండు నూరేళ్లు జీవించాలని జిల్లా ప్రజలకు మరింత సేవలందించాలని ఆకాంక్షించారు. సేవాదళ్ జిల్లా అధ్యక్షులు సామల రవీందర్, సోమ రవీందర్ రెడ్డి, డాకూర్ ప్రకాష్, సుబ్బూర్ శ్రీనివాస్, రాజశేఖర్, జలతరాజు నరసింహ యాదవ్, డి డి కార్డు హరినాథ్ రెడ్డి, జానీ, కానుగంటి ప్రేమో కుమార్, తోట కుమార్, తోటకూర పాండు,యాదవులు, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.

## శ్రీ అభయ హాస్పిటల్ ఆధ్వర్యంలో బండసోమారం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

- ముఖ్య అతిథులుగా తాజా మాజీ సర్పంచ్ కటిక జంగయ్య





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్01:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం బండ సోమారం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆదివారం రోజున గ్రామ వాస్తవ్యుడు శ్రీ అభయ మల్టీ స్పెషాలిటీ ట్రస్ట్ హాస్పిటల్ అధినేత డాక్టర్ బి మహేష్ ఎం డి, డిఎన్ బి,అనేస్తియా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా గ్రామ తాజామాజీ సర్పంచ్ కటిక జంగయ్య యాదవ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ జంగయ్య మాట్లాడుతూ డాక్టర్ మహేష్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించి ఉన్నత చదువుల కొరకు హైదరాబాద్ కి వెళ్లి ఒక డాక్టర్ గా పట్టా పొంది సొంతంగా అభయ హాస్పిటల్ ఏర్పాటు చేసుకుని కార్పొరేట్ స్థాయిలో గ్రామ మరియు జిల్లాలో మంచి వైద్యం అందిస్తూ మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్న డాక్టర్ మహేష్ కు అభినందనలు తెలిపారు. అనంతరం డాక్టర్ బి మహేష్ మాట్లాడుతూ నా సొంత గ్రామమైన బండ సోమారంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా గ్రామ ప్రజలకు మరియు జిల్లా ప్రజలకు 24 గంటలు వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని మరియు అతి తక్కువ ఖర్చుతో మంచి వైద్యం అందిస్తానని తెలిపారు. అవసరం ఉన్నవారికి ఉచిత మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బూరుగు లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లమాస అశోక్,వంగపల్లి బాలరాజు, సురేష్, పల్లపు రవి, సంతోష్ రెడ్డి, వెంకటేశం, డాక్టర్ బి. లవన్ కుమార్ డ్యూటీ డాక్టర్, ఆర్. శివకుమార్ ఐ సి యూ తెరపిస్ట్, సిస్టర్స్ అనిత, గీత,మేనేజర్స్ భాను, శ్రీను,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ధారా నవీన్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్01:** మునుగోడు నియోజవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన సందర్భంగా కోమటిరెడ్డి యువసేన రాష్ట్ర నాయకులు సుడుగు శ్రీనివాస్ రెడ్డి ధార నవిన్, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో వారి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖఃసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు వారితోపాటు ఎషాబోయిన. నవీన్,బబ్బి నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ తరలిన దండోరా నాయకులు

- మంద కృష్ణ మాదిగకు భారీ స్వాగత ర్యాలీ పలకటానికి వేలాది మందితో బయలుదేరిన దండోరా బృందం





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 01:** ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగకి స్వాగతం పలికేందుకు వరంగల్ తరలిన దండోరా నాయకులు. ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు- ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ -ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ మరియు బృందం. మాదిగ జాతి ఖ్యాతిని అందలమెక్కి ంచిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి ఆదివారం రోజు ఘనంగా స్వాగతం పలికేందుకు యాదాద్రి భువనగిరి జిల్లాలోని వివిధ మండలాల నుండి వరంగల్ కు బయలుదేరిన ఎమ్మార్పియస్, ఎంఎస్పీ ఉద్యమ నాయకులు. ఈ సందర్భంగా ఎంఎస్పి అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మరియు ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగలు మాట్లాడుతూ ఈ దేశంలో రాజ్యాంగ పలాలు అందరికందాలని ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని చేపట్టిన మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్నకు మాదిగ హక్కులే కాదు మానవ హక్కుల కోసం నిరంతరం శ్రమించిన తీరును చూసి ఈ దేశం గుర్తించి దేశ ప్రాముఖ్యత కలిగిన పద్మశ్రీ అవార్డు దేశ ప్రథమ పౌరురాలు రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ అందుకుని మాదిగ జాతి ఖ్యాతిని, పీడిత జాతుల ఖ్యాతిని, సామాజిక ఉద్యమానికి అండగా నిలిచిన సమాజానికి అందలమెక్కించిన మహా నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న అని ప్రథమంగా విప్లవాల ఖిల్లా వరంగల్ సొంత గడ్డపై అడుగెడుతున్న సందర్భంగా వేలాది మందితో జరిగిన భారీ స్వాగత ర్యాలీ కార్యక్రమానికి తరలి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులుఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ,ఎమ్మార్పియస్, ఎంఎస్పీ జిల్లా నాయకులు భూడిద జానీ మాదిగ,సుంచు ప్రేమ్ మాదిగ, ఆకారపు లక్ష్మీ నారాయణ మాదిగ,జెర్రిపోతుల కరుణాకర్ మాదిగలతో పాటు వివిధ మండలాల నుండి పెద్దఎత్తున తరలి వెళ్లడం జరిగింది.

# కామ్రేడ్ గట్టికొప్పుల లింగయ్య 4వ వర్ధంతి వేడుకలు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్ 01:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం వర్టూరు గ్రామంలో కామ్రేడ్ గట్టికొప్పుల లింగయ్య 4వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై గట్టికొప్పుల లింగయ్య స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ...లింగయ్య తన చిన్ననాటి నుంచి కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్శీతులైనారు. ఆయన 18 సంవత్సరాలకు క్రియాశీల సభ్యత్వం పొందాడు. వర్టూరు గ్రామంలో ఆయన ప్రజా సంఘాలు కూలి సంఘం రైతు సంఘం ప్రజా సంఘాలు ఏర్పాటు చేసి కమ్యూనిస్టు పార్టీలో కీలక పాత్ర పోషించిన నాయకుడు లింగయ్య ఆ రోజుల్లో వర్టూరు గ్రామంలోని భూ సమస్యపై ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వర్టూరు మీ మంగల్ గడ్డ భూములను పేద ప్రజలకు ఇళ్లస్థలాలకు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేయించిన నాయకుడు లింగయ్య ఆ రోజుల్లో నీటి సంఘం చైర్మన్ గా పనిచేయడం జరిగింది. లింగయ్య అంచలంచలుగా గ్రామ సభ్యుడు నుండి మండల కార్యవర్గ సభ్యునిగా ఎదిగి వర్టూరు గ్రామంలో ప్రజల వైపు నుండి ప్రజా సమస్యలను ముందుకు తీసుకువెళ్లిన నాయకులు లింగయ్య. ఆ రోజుల్లో లింగయ్య వర్టూరు గ్రామంలోని కీలకపాత్ర పోషించి పార్టీని ముందుకు నడిపించిన లింగయ్య ఈ నాలుగు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. లింగయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గాధ గానిమాణిక్యం, మండల కార్యవర్గ సభ్యులు పల్లె వెంకన్న, గ్రామ శాఖ కార్యదర్శి సూదగాని వెంకన్న, నల్ల రాములు, పల్లె శీను,గువ్వ సిద్ధులు, గట్టికొప్పుల శ్రీనివాస్, గువ్వా సిద్ధులు, గట్టి కొప్పుల శ్రీకాంత్, పల్లె పవన్, బొట్ల అశోక్, కుటుంబ సభ్యులు నాగలక్ష్మి, గట్టికొప్పుల లక్ష్మీనారాయణ, గట్టికొప్పుల అమరేందర్, శ్రీను, పాల్గొన్నారు.

## కాటమయ్య బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ శనివారం రాత్రి మునుగొడు నియోజకవర్గం గట్టుప్పల్ మండలం గౌడ సోదరుల కాటమయ్య బోనాల సందర్భంగా పూజ కార్యక్రమాలలో పాల్గొన్నారు. వీరితోపాటు మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ,బిఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.





# భూభారతి చట్టంతో భూ సమస్యలకు పరిష్కారం

- రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి
- తొర్రూర్ తహసిల్దార్ జి. శ్రీనివాస్

**తొలి అక్షరం రాష్ట్ర బ్యూరో,తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),జూన్1:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు ఉన్న ప్రజలు వాటిని పరిష్కరించుకోవచ్చని తొర్రూర్ తహసిల్దార్ జి. శ్రీనివాస్ తెలిపారు.ఈ చట్టం కింద గ్రామ స్థాయిలో భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహించబడుతున్నాయని ఆయన వెల్లడించారు.ఈ అవకాశాన్ని మండలంలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ కోరారు.

## రెవెన్యూ సదస్సుల వివరాలు

తొర్రూరు మండలంలో భూ సమస్యల పరిష్కారం కోసం రెండు బృందాలను (టీమ్స్) ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ శ్రీనివాస్ వివరించారు.ఈ బృందాలు జూన్ 3వ తేదీ నుండి జూన్ 17వ తేదీ వరకు మండలంలోని అన్ని గ్రామాలలో పర్యటిస్తాయి.ప్రతి గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం లేదా రైతు వేదికలో రెవెన్యూ అధికారులు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు అందుబాటులో ఉంటారనీ తెలిపారు.భూ సమస్యలు ఉన్నవారు తమ భూమి సంబంధిత డాక్యుమెంట్లతో వచ్చి అధికారులకు తమ సమస్యలను విన్నవించుకోవచ్చు అని తెలిపారు. కొత్తగా వచ్చిన భూభారతి చట్టం ద్వారా వారి సమస్యలు పరిష్కరించబడతాయని తహసిల్దార్ హామీ ఇచ్చారు.

**గ్రామాలకు రెవెన్యూ అధికారుల పర్యటన షెడ్యూల్:**

- **జూన్ 3వ తేదీ:** గోపాలగిరి,కొమ్మనపల్లి గ్రామాలు
- **జూన్ 4వ తేదీ:** చర్లపాలెం,చింతలపల్లి గ్రామాలు
- **జూన్ 5వ తేదీ:** కర్కాల,అమ్మపురం గ్రామాలు
- **జూన్ 6వ తేదీ:** చీకటాయపాలెం,ఖానాపురం గ్రామాలు
- **జూన్ 9వ తేదీ:** హరిపిరాల,సోమారం గ్రామాలు
- **జూన్ 10వ తేదీ:** గుర్తూరు,పత్తేపురం గ్రామాలు
- **జూన్ 11వ తేదీ:** బొంతుపల్లి, జమస్తాన్ పురం గ్రామాలు
- **జూన్ 12వ తేదీ:** మాటేడు,కంటాయపాలెం గ్రామాలు
- **జూన్ 13వ తేదీ:** పోలేపల్లి,మడిపల్లి గ్రామాలు
- **జూన్ 16వ తేదీ:** వెంకటాపురం,తొర్రూరు గ్రామాలు
- **జూన్ 17వ తేదీ:** నాంచారి మడూర్,వెలికట్ట గ్రామాలు

ఈ తేదీలలో ఆయా గ్రామాల ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి రెవెన్యూ అధికారులకు సహకరించాలని తహసిల్దార్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు.

భూభారతి చట్టం ద్వారా పారదర్శకంగా భూ సమస్యలు పరిష్కరించబడతాయని ఆయన పునరుద్ఘాటించారు.




# గ్రామీణ పేదలకు హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ అండ

- ఉచిత మెగా వైద్య శిబిరం
- తొర్రూర్‌లో పేదల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక దృష్టి
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ట్రస్ట్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి













**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం), జూన్1:** గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు అన్నారు.ఆదివారం మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హనుమకొండలోని అజర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ....గత 30 ఏళ్లుగా పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడంలో హనుమాండ్ల ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ నిమగ్నమై ఉందని తెలిపారు.గ్రామీణ పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే దృఢ సంకల్పంతో తొర్రూరులో ట్రస్ట్ ఆధ్వర్యంలో ఒక ఆసుపత్రిని కూడా నిర్మించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.పేదల ఆరోగ్యమే లక్ష్యంగా ఈ చారిటబుల్ ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని వివరించారు.

**సీజనల్ వ్యాధుల నివారణ, దీర్ఘకాలిక వ్యాధులకు అండ:** ముఖ్యంగా వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, సీజనల్ వ్యాధుల నివారణకు, కరోనా మహమ్మారిని కట్టడి చేయడానికి, దీర్ఘకాలిక వ్యాధులను అంతం చేయడానికి, అలాగే దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి అండగా నిలిచేందుకు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని నిర్వాహకులు ట్రస్ట్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. పాలకుర్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి,సంక్షేమంలో అగ్రభాగాన నిలపడంతో పాటు, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలనే దృఢ సంకల్పంతో వైద్యులు, అజర ఆసుపత్రి సహకారంతో ఈ శిబిరం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించామని చెప్పారు.

**ఉచిత వైద్య పరీక్షలు, ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి** ఈ వైద్య శిబిరంలో రక్తపోటు (బిపి), షుగర్ పరీక్షలతో పాటు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. ఆరోగ్యవంతమైన నియోజకవర్గంగా పాలకుర్తిని తీర్చిదిద్దుతామని ప్రజలకు భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలోని ప్రజలు వైద్యుల సూచనలను పాటించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ప్రజా ప్రభుత్వం నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తుందని, తొర్రూరు పట్టణంలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణంతో పాటు, పాలకుర్తిలో 50 పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా నిధులు మంజూరు చేయించుకున్నామని వారు తెలిపారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి సహాయ సహకారాలు అందించిన అజర సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి యాజమాన్యం, వైద్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.శివ సుబ్రహ్మణ్యం, డాక్టర్ బి. సత్య కిరణ్,డాక్టర్ సమర్థ రెడ్డి, డాక్టర్ వీరయ్య, డాక్టర్ నీరజ, డాక్టర్ మమత,డాక్టర్ యాదగిరి రెడ్డిలతో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ సైకిల్ దినోత్సవం ర్యాలీ

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 1:** ఫిట్ ఇండియా లో భాగంగా జూన్ 2 అంతర్జాతీయ సైకిల్ దినోత్సవం 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభసందర్భంలో ఆదివారం మహబూబాబాద్ జిల్లాలో ఘనంగా సైకిల్ ర్యాలీనీ జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల నుండి ఎన్టీఆర్ స్టేడియం వరకు జరిగిన ఈ ర్యాలీలో అధిక సంఖ్యలో క్రీడాకారులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని సైక్లింగ్ వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా యువజన మరియు క్రీడల అధికారి ఓ. జ్యోతి మాట్లాడుతూ సైక్లింగ్ వలన శరీరానికి అందం, ఆరోగ్య పటుత్వం లబిస్తుందని, సైకిల్ తొక్కడం వలన స్ట్రెస్ నుంచి విడుదల పొందుతారని, కాలుష్యరాహిత సమాజాన్ని ఏర్పాటు చేస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో బాస్కెట్బాల్ కోచ్ కుమార్ స్వామి తైక్వాండో కోచ్ రాంబాబు, క్రీడాకారులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.








## హాజీపూర్ గ్రామంలో బొడ్రాయి పండుగ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్01:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం హాజీపూర్ గ్రామంలో బోడ్రాయి పండుగ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా బోడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి పండుగలో పాల్గొన్న తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్01:** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం హాజీపురం గ్రామంలో జరుగుతున్న బొడ్రాయి పండుగ వేడుకలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు తాజామాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ బాల నరసింహ, మాజీ ఎంపీపీ సుధీర్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ చిత్రంగా పద్మశ్రీ చింతకింది మల్లేశం సినిమాకు గద్దర్ అవార్డు

- సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూన్01:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మరియు పట్టణంలోని క్రాంతినగర్ లో పద్మశ్రీ చింతకింది మల్లేశం సినిమా 3 వ ఉత్తమ చలన చిత్రంగా గద్దర్ అవార్డు గ్రహీతగా ఎంపికైన సందర్భంగా పద్మశ్రీ చింతకింది మల్లేశంకి చిరు సన్మానం చేయడం జరిగింది. పద్మశాలి సంఘ నాయకులు, కుల పెద్దలు, కుల భాంధువులు,తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్లకు డోన్ ఎమ్మెల్యే కోట్ల రాక..

**తొలి అక్షరం/బేతంచెర్ల (జూన్ 1):** కేంద్ర మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు, డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి నేడు సోమవారం బేతంచెర్ల కు రానున్నట్లు మండల టీడీపీ నాయకులు ఆదివారం ఓ ప్రకటన లో తెలిపారు. వారు మాట్లాడుతూ... స్థానిక పట్టణానికి ఉదయం 8 :00 గంటలకు డోన్ ఎమ్మెల్యే కోట్ల వస్తున్నట్లు వారు తెలిపారు. కాబట్టి కూటమి నాయకులు,కార్యకర్తలు బేతంచెర్ల లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం దగ్గరికి రావాల్సిందిగా వారు కోరారు.



## చిన్నారులను ఆశీర్వదించిన నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 1:** రామన్నపేట మండలం నీర్నంల గ్రామానికి చెందిన నోముల మహేందర్ కుమార్తెల నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించినారు

## జినుక రాములు ఈ మొక్కలో జీవించి ఉంటాడు

**- హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న**



**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 1:** మహబూబాబాద్ జిల్లా అయోధ్య గ్రామంలో సంఘమిత్ర సభ్యురాలు. వీణాధరి నాన్న కొంత కాలంగా అనారోగ్యంతో చికిత్స తీసుకుంటూ మృతి చెందారు. ఆదివారం పెద్ద కర్మ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇచ్చి వారి కుమారుడు,కూతురు వీణాధరి కు. హుండీలో షో మొక్కలు పెట్టి బహుకరించారు. వెంకన్న మాట్లాడుతూ జినుల రాములు వారికి భౌతికంగా దూరమైన వారు ఈ మొక్కలో జీవించి ఉంటాడని ఆన్నారు.అంతరించి పోతున్న జీవ వైవిధ్యాన్ని రక్షించడం కోసం నేను నావంతుగా కృషి చేస్తూనే ప్రతి సందర్భంలో మొక్కలు ఇచ్చే ఒక సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నానని అన్నారు. సంఘమిత్ర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**- ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన విద్యార్థులు**

**తొలి అక్షరం/బేతంచెర్ల (జూన్ 1):** 2002-2003 పూర్వ విద్యార్థుల సమ్మేళనం మండల పరిధిలోని "సిమెంట్ నగర్ ఉన్నత పాఠశాల"లో ఆదివారం జరిగింది. ప్రస్తుత ప్రధానోపాధ్యా యురాలు ముషరత్ జఫ్రాన్, గోవింద ప్రసాద్, నిర్మల, దేవమని, సూరి బాబు, నాగమణి, సుధాకర్ శర్మ, రామకృష్ణ, రఘునాథ్ రెడ్డి, విజయ్ భాస్కర్, నారాయణ లకు విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. ఆర్గనైజర్స్ : కేశవ సుబ్బ రాజు, భా ర్గవి దేవి(అడ్వకేట్), రజినీ, రవీంద్ర నాయక్, సురేష్, మహాలక్ష్మి, ఆనంద్, ప్రసాద్, రూప, మాధవి జరీనా తదితరులు పాల్గొన్నారు.




# ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగుల కొరత లేకుండా చూడాలి

- తరగతికి ఒక టీచర్ తప్పనిసరి కావాలి
- పీఆర్టీయూ కమిటీ సభ్యుల డిమాండ్

**తొలి అక్షరం/మరిపెడ జూన్ 1:** ప్రాథమిక పాఠశాలలో 30 మంది విద్యార్థులకు కనీసం ముగ్గురు టీచర్, విద్యార్థుల సంఖ్య 30 కంటే పెరిగితే ప్రతి ప్రీ ప్రైమరీ తరగతిని పరిగణనలోకి తీసుకొని తరగతికి కనీసం ఒక ఉపాధ్యాయుడి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి,లింగాల మహేష్ గౌడ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రస్తుత యూడైస్ సంఖ్య ఆధారంగా జూన్ 13 వ తేదీ లోపు ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని ప్రభుత్వం విడుదల ఉత్తర్వులు విద్యా వ్యవస్థను అయోమయానికి గురి చేస్తున్నాయని తెలిపారు. బడిబాట కార్యక్రమం పూర్తయ్యేసరికి ప్రతి పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అన్నారు. బడిబాట కార్యక్రమం పూర్తయిన తర్వాత మాత్రమే ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని కోరారు. ప్రాథమిక పాఠశాలల్లో 60 మందికి ఇద్దరే టీచర్లు 90 మందికి మందికి ముగ్గురు టీచర్లు అని ఉత్తర్వులు ఇవ్వడం సరికాదన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఖచ్చితంగా ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుని చొప్పున ఐదు తరగతులకు ఐదుగురు ఉపాధ్యాయులు, పూర్వ ప్రాథమిక తరగతి ఉంటే అదనంగా మరో ఉపాధ్యాయుడు ఉన్నప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో వ్యవస్థను పరిశీలించకుండా పాఠశాలలు తెరిచే ముందే సర్దుబాటు





ఉత్తర్వులు ఇవ్వడం విద్యా వ్యవస్థలో గందరగోళంలో నెట్టి వేయడమే అన్నారు. ఉపాధ్యాయులు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు గ్రామాల్లో పర్యటించి పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచుకునేందుకు తీవ్రంగా కృషి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన షెడ్యూల్ తో సంబంధం లేకుండా వేసవి సెలవుల్లో ప్రతి ఇల్లు తిరిగి విద్యార్థుల సంఖ్య పెంచే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. వందల పాఠశాలల్లో వేసవి శిబిరాలు నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల ప్రచారం చేస్తున్నారని తెలిపారు.ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం సరికాదన్నారు. విద్యార్థులు లేనిచోట పని చేస్తున్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం సరైనదేనని, ఈ సర్దుబాటు బడిబాట పూర్తయ్యాక విద్యార్థుల సంఖ్యను ప్రామాణికంగా తీసుకొని సర్దుబాటు చేయాలని కోరారు. విద్యార్థులు విద్యా ప్రమాణాలతో ఉన్నతంగా ఎదిగి, అన్ని సామర్థ్యాలను సాధించడానికి ప్రాథమిక పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉండకూడదని పేర్కొన్నారు. మౌలిక వసతులు బాగా ఉండాలని చెప్పారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో 60 మంది పిల్లలు ఉంటే కేవలం ఇద్దరు, 90 మందివరకు ముగ్గురు టీచర్లు అని పేర్కొనడం దురదృష్టకరం అన్నారు. ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉన్నప్పుడే నాణ్యమైన విద్య అందుతుందని చెప్పారు. విద్యార్థుల సంఖ్య 30 మంది ఉంటే కనీసం ముగ్గురు ఉపాధ్యాయులు, సంఖ్య 30 మందికి పైబడి ఉంటే తరగతికి ఒక ఉపాధ్యాయుడు కచ్చితంగా ఉండాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో పూర్వ ప్రాథమిక తరగతులు ఉంటే విద్యార్థులు ప్రైవేటు పాఠశాల వెళ్లకుండా ఉంటారని తెలిపారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోకుండా ఆదరాబాదరాగా జూన్ 13 వ తేదీ లోపు ఉపాధ్యాయ సర్దుబాటు చేయాలని ఉత్తర్వులు ఇవ్వడం గందరగోళానికి దారితీస్తోందని వాపోయారు. ఈ ఉత్తర్వుల వల్ల ప్రాథమిక విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని చెప్పారు. ప్రభుత్వం విద్యా శాఖ అధికారులు ఆలోచించి ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతి విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకోవడమే కాక, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా ఉపాధ్యాయుల సర్దుబాటును బడిబాట అనంతరం చేపట్టాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదు పెంచడానికి పీఆర్టీయూ నిరంతరం పని చేస్తుందని, హేతుబద్ధంగా ఆమోద యోగ్యంగా విద్యా వ్యవస్థ అభివృద్ధి కోసం సర్దుబాటు చేస్తే స్వాగతిస్తామని తెలిపారు.

# త్యాగంతో వచ్చిన్నా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ అమరవీరుల ఉనికి లేకుండా చేశారు ???

**తొలి అక్షరం/నరసింహుల పేట జూన్ 01:** 60 సం కాలం పాటు సాగిన ఉద్యమ ప్రస్థానం లో ఈ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మట్టి తల్లి నీ అడిగితే త్యాగాల ఆనవాలు చూపిస్తుంది . ప్రతి వీరుని నెత్తుటి మరక నీ అడిగితే వీరుని జాడ ను తెలియ జేస్తుంది .అలాంటి త్యాగ ఫలం నేటి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు. అలాంటి ఏర్పాటు కి కారణమైన అమరవీరుల త్యాగం లేకుండా చేశారు గత పాలకులు , కాంగ్రెస్ పార్టీ అధినేత అయినా రాహుల్ గాంధీ అలానే రేవంత్ రెడ్డి గారు త్యాగాల గురించి ఎన్నో మార్లు త్యాగాల వీరుల ఆత్మ బలిదానం చేసిన వీరులు కోసం ఎన్నో పోరాటాలు చేశారు .ఎన్నో సార్లు అమరుల కుటుంబాలు గురించి వాలు అనుభవిస్తునా దుస్తితి గురించి ...అలానే స్తూపం లో జరిగినా అవినీతి గురించి ప్రెస్ మీట్ పెట్టడం కూడా జరిగింది . నేడు అదే వ్యక్తి నేడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో కీలక వ్యక్తి గా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గా బాధ్యత నీ నిర్వాసితున్నారు .ఎందుకు కేసీఆర్ చేసినా తప్పు నీ ఇప్పటి ముఖ్య మంత్రి గారూ చేస్తున్నారని తెలంగాణ అమరవీరుల కుటుంబాల సభ్యులు తమ ఆవేదన నీ ఎవరికి చెప్పాలో తెలియక ఇంట్లోనే ఉన్నారు . ఎన్నో మార్లు రేవంత్ రెడ్డి గారు ఎన్నో రకాలుగా త్యాగాల కోసం ఎన్నో విషయాలు చెప్పారు . కేసీఆర్ అమరవీరుల స్థూపం లో ఎన్నో రకాల అవినీతి చేస్తున్నారని ఆ ప్రాజెక్టు లో చాలా అవినీతి జరిగింది అని ఆంధ్రా కి చెందిన ఒక ప్రముఖ సంస్థ కి నిర్మాణ బాధ్యత నీ అప్పగించారు అని విర్మర్శలు చేసినా మన ముఖ్య మంత్రి గారికి తెలంగాణ అమరవీరుల కుటుంబాలను కలిసే అంత తీరిక లేదా ... దయ చేసి ఒకసారి ఆలోచన చేయాలి అని మనవి చేస్తున్నారు కుటుంబాలు..బలిదానాల పునాది పైనా గద్దె నీ ఎక్కిన కేసీఆర్ ఏ నాడు కూడా ఆ రోజు కుటుంబాలను బుక్కెడే బువ్వ అయినా పెట్టావా కేసీఆర్ అని చాలా సార్లు తెలంగాణ అమరవీరుల కుటుంబాల గురించి పోరాటం చేసినా నేటి ముఖ్య మంత్రి గారు అమరవీరుల కుటుంబాలను అందరినీ న్యాయం చేయాలని కోరుతూ ఉన్నారు. ఇది అమరుల స్మృతి వనం కాదు వి "స్మృతి" అని రాహుల్ గాంధీ గారిని కొత్తగా ఏర్పాటు చేసినా స్థూపానికి ఆ నాడు తీసుకొని వచ్చి స్తూపం లో జరిగిన అవినీతి నీ బయట పెట్టే ప్రయత్నం చేసినా రేవంత్ రెడ్డి గారికి స్తూపం తాళంలు దొరకడం లేదా అని అడుగుతున్నారు.అసలు తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు కావాల్సింది ఏమి.? గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పది జిల్లాల సుమారు 587 మంది కుటుంబాలకు అర్హత గలిగినా వారికి ప్రభుత్వ ఉద్యోగం అలానే 10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ప్రభుత్వం ఏర్పాటు అవగానే మొదటి సంతకం చేయడం జరిగింది. కానీ మొదటి నుండి చెప్పుకొస్తునా 1200 మంది అనే ముచ్చట మాత్రం అలానే ఉండి పోయింది .. గత ప్రభుత్వంలో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు గత ప్రభుత్వం తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు 1) పది లక్షలు చెక్కు 2) ఒకరికి ఇంట్లో ప్రభుత్వం లో ఉద్యోగం 3) మూడు ఎకరాల సాగు భూమి 4) గృహ నిర్మాణం 5) విద్య6) వైద్యం. ఇలా కొన్ని హామీలు ఇవ్వాలి అని హామీ ఇచ్చిన కల క్రమేనా అవి కేసీఆర్ మర్చిపోవడం ఎన్నో మార్లు కలవాలి అని ఎన్నో ప్రయత్నాలు చేసిన ఫలితం లేకుండా పోవడం జరిగింది.ఎన్నో విజ్ఞప్తుల్ల తర్వాత కొత్త స్తూపం ఆవిష్కరణ చేస్తారు అని అన్నారు కానీ చాలా దుర్మార్గంగా కుటుంబాలను పిలవకుండా కవులు కళాకారులు రచయిత లు ఉద్యమ నాయకులతో పిలిచి వారితో అమరుల స్మృతి వనం ను ఆవిష్కరించే ప్రయత్నం చేసి విజయం సాధించిన అది కుటుంబ సభ్యులకు చెప్పకుండా చేశారు అనే అపవాదు కేసీఆర్ ముట్ట గట్టుకుని ఉనారు అని సంగతి మర్చిపోవద్దు .చరిత్ర లో అందరూ కల గర్భంలో కలవాల్సిందే... చరిత్ర లేకుండా చేసినా వారు వారే



లేకుండా పోయారు అనే విషయం మర్చిపోకూడదు అనేది సత్య దూరం .అది నేటి ముఖ్య మంత్రి గారికి కూడా వర్తిస్తుంది.అనేది గుర్తుకు పెట్టుకోవాలి.నాకు తెలిసి తెలంగాణ అమరవీరుల గురించి కానీ వారి కుటుంబాల గురించి ఈ తెలంగాణ రాష్ట్రంలో ఏ పార్టీ కానీ ఏ నాయకుడు కానీ అమరవీరుల గురించీ పోరాటం చేసినంత ఎవరు చేసి ఉండరు... రేవంత్ రెడ్డి పి సి సి చీఫ్ అయ్యాక ప్రత్యేకంగా అమరవీరుల గురించి ఎన్నో సార్లు ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది మరి ఎందుకు ముఖ్య మంత్రి అయ్యాక తెలంగాణ అమరవీరుల కుటుంబాల అలానే త్యాగాల గురించి మాట్లాడడం లేదు ఒకసారి వారి కుటుంబాలకు సమాధానం చెప్పాలని కోరుతున్నారు.అసలు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఏ హామీలు ఇచ్చారో చూద్దాం ...హైదరాబాద్ డిక్లరేషన్ లో యూత్ డిక్లరేషన్ పేరిట ప్రియాంక గాంధీ గారిచే డిక్లరేషన్ ఆవిష్కరించారు అందులో 1 ) తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు 250 గజాల స్థలం 2) వారి కుటుంబం లో తల్లి/ తండ్రి/ భార్య ఇలా ఎవరు ఉన్నా వారికి నేల కి 25000 పెన్షన్ ఇవ్వాలని స్వయంగా ప్రియాంక గాంధీ గారిచే డిక్లరేషన్ చెప్పించారు.నేటికి అవి ఎలాంటి హామీలను నచ్చుకోలేదు కుటుంబాల సభ్యులు దయ చేసి గత ప్రభుత్వం చేసినా తప్పు నీ ఈ ప్రభుత్వం చేయదు అని మనవి చేస్తున్నారు కుటుంబాలు కేసీఆర్ నడిచినా దారిలో రేవంత్ రెడ్డి గారు నడిస్తే కేసీఆర్ కి రేవంత్ రెడ్డి కి ఉన్నా తేడా ఏంటి అని ఆలోచన చేయాలి వారే దయ చేసి అమరుల కుటుంబాలు గురించి అలానే త్యాగాల గురించి ఆలోచన చేయండి నరేష్ నాయక్ తెలంగాణ అమరవీరుల కుటుంబాల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు

# సైనిక పాఠశాలలు తెలంగాణలో ఎక్కడ .?

**తొలి అక్షరం/రామన్నపేట, జూన్ 1:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో ఒక్క సైనిక పాఠశాల కూడా స్థాపించకపోవడం కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల ఎంత వివక్ష చూస్తుందో అర్థం చేసుకోవచ్చు. 1961 సంవత్సరంలో వి.కే.మేనన్ రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, రక్షణ శాఖ సైనిక స్కూల్ సొసైటీ ఏర్పాటు కావడం జరిగింది. అప్పటినుండి భారతదేశంలో విద్యార్థి దశ నుండే విద్యార్థులను సైన్యం వైపు ఆకర్షించే విధంగా ఉత్తమ విద్య, సాహస కృత్యాలు, ఎన్సిసి,ఎన్ఎస్ఎస్, సేవా కార్యక్రమాలతో ఈ పాఠశాలలను నిర్వహించడం జరుగుతుంది. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఇంటర్మీడియట్ స్థాయితోనే త్రివిధ దళాలలో ఆఫీసర్ క్యాడర్, దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించి యోధులుగా తయారవుతారు. అంతేకాకుండా భారత నావెల్ అకాడమీలో త్రివిధ దళాలను లీడ్ చేయడం జరుగుతుంది. ఉత్తమ పౌరులుగా కూడా ఈ సమాజానికి ఈ సైనిక్ పాఠశాలలు అందిస్తున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండు సైనిక్ స్కూలు ఉండేవి.అందులో ఆంధ్రప్రదేశ్ లోని కోరుకొండ సైనిక్ స్కూల్, కలికిరి సైనిక్ స్కూల్. ఈ రెండు స్కూళ్లలో హోం స్టేట్ కింద తెలంగాణ విద్యార్థులకు కూడా అవకాశాలు ఉండేవి. కానీ ఈ సంవత్సరం నుండి ఈ రెండు సైనిక్ స్కూల్లో తెలంగాణ విద్యార్థులకు హోం స్టేట్ ను ఎత్తివేయడం జరిగింది తద్వారా తెలంగాణ రాష్ట్ర విద్యార్థులకు తీవ్రమైన అన్యాయం జరిగింది. ఇట్టి విషయంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు కూడా చేపట్టలేదు. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం మరియు సైనిక్ స్కూల్ వాళ్లు కూడా తెలంగాణ విద్యార్థుల గురించి ఆలోచించలేదు పట్టించుకోలేదు. ఇది విద్యార్థులకు నష్టం జరిగిందని చెప్పవచ్చు. ఎంట్రన్స్ రాసే టైంలో తెలంగాణ విద్యార్థులు లోకల్ కేటగిరి అర్హులైన దరఖాస్తులు తీసుకొని ఫలితాలు వచ్చేసరికి లోకల్ కోట లేదు తెలంగాణ విద్యార్థులకు అని చెప్పడం ఉద్దేశపూర్వకంగా అన్యాయం చేయడమే అవుతుంది. అంతేకాకుండా ఈ విద్యా సంవత్సరం నుండి రక్షణ శాఖ సైనిక్ స్కూల్ సొసైటీ నుండి పెరిగిన జనాభా,సైన్యం అవసరాల దృష్ట్యా దేశం యొక్క భద్రత దృశ నూతన సైనిక్ స్కూల్ సొసైటీ పాలసీని తయారుచేసి పబ్లిక్ అండ్ ప్రైవేట్ సెక్టార్లో సైనిక్ స్కూల్ ను మంజూరు చేయడం జరిగింది. ఇందులో కూడా తీవ్ర అన్యాయం జరిగిందని చెప్పవచ్చు 41 సైనిక్ స్కూలు అనుమతులు పొందితే ఈ సెక్టర్ లో కూడా తెలంగాణ రాష్ట్రానికి ఒక్క స్కూలు కూడా మంజూరు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ వివక్ష తెలంగాణ రాష్ట్రం పట్ల సూ స్పష్టంగా అర్థమవుతుంది. ఎందుకంటే ఒక్క సైనిక్ స్కూల్ కూడా లేని తెలంగాణ రాష్ట్రానికి పబ్లిక్ ప్రైవేట్ సెక్టార్ లో ఉన్న ఒక స్కూలు కూడా మంజూరు చేయకపోవడం కడు శోచనీయం. 100 సైనిక్ స్కూల్లో ఏర్పాటు చేయాలన్నటువంటి లక్ష్యంతో ముందుకు వెళ్తున్న సైనిక్ స్కూల్ సొసైటీ రక్షణ శాఖ ఇకముందు అయినా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న జనాభా మరియు విద్యార్థులను భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని వచ్చే విద్యా సంవత్సరానికి అయినా సైనిక్ స్కూల్ లను మంజూరు చేసి తెలంగాణ విద్యార్థులకు త్రివిధ దళాలలో సేవ చేసే అవకాశం కల్పించాలని, బావి భారత పౌరులుగా త్రివిధ దళాల సేవ చేసి దేశం యొక్క రుణాన్ని తీర్చుకునే అవకాశం ఈ ప్రాంత విద్యార్థులకు ఇవ్వాలని సమాజం విద్యార్థి యువలోకం గొంతెత్తి కోరుతుంది. లేని పక్షంలో యావత్ యువత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భరతం పట్టి సాధించుకుంటాయి. అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం వరంగల్ జిల్లాలో పరిశీలనలో ఉన్న సైనిక్ స్కూల్ లకు బాలిక వసతులు స్థలం ఇతర సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్న ఈ ప్రభుత్వం స్పందించకపోవడం ప్రయత్నం చేసుకోవడం ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వం తప్పు అవుతుంది. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులుగా పార్లమెంట్ సభ్యులు ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ ఒక సైనిక్ స్కూల్ సాధించుకోకపోవడం వారి అసమర్థతే అవుతుంది. రాష్ట్ర అభివృద్ధి కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ కలుస్తానని బీరాలు పలుకుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి ఒక్కసారి కూడా సైనిక్ స్కూల్ గురించి చిన్న వినతిపత్రం సమర్పించకపోవడం కూడా ఒక సైనిక్ స్కూల్ కూడా సాధించకపోవడం ఆయన అసమర్థత అవుతుంది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ అన్న ముఖ్యమంత్రి గారు సైనిక్ స్కూల్ సాధించాలని విద్యార్థుల లోకం వేడుకుంటుంది. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్నటువంటి టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఈ విషయంలో ప్రయత్నించకపోవడం కూడా వారిది అసమర్థతే . ఎంతో సఖ్యతగా కేంద్రంతో ఉంటున్న అని భావిస్తున్న ముఖ్యమంత్రి గారు వెంటనే రక్షణ శాఖ మంత్రి సైనిక్ స్కూల్ సొసైటీ తో సంప్రదింపులు జరిపి తెలంగాణ రాష్ట్రంలో సైనిక్ స్కూల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఎందుకంటే విద్య అంటే కేవలం నారాయణ శ్రీ చైతన్య కళాశాలలో చదవడం కాదు, బీటెక్ ఎంబిబిఎస్ చదవడం కాదు, ఉద్యోగం అంటే సాఫ్ట్ వేరే కాదని తెలంగాణ విద్యార్థులు యువత సైనిక పాఠశాలలో చదివి సాహస కృత్యాలు, దేశ భద్రత లో కూడా మన వంతు పాత్ర పోషించడం అవుతుందని , యుద్ధ సమయాలలో మన రాష్ట్రం యొక్క దమ్ము ధైర్యం శక్తియుక్తులను కూడా ప్రదర్శించాల్సిన అవసరం ఉంటుంది. త్రివిధ దళాలులో ఆఫీసర్ క్యాడర్ సేవలు అందించి తెలంగాణ రాష్ట్రం యొక్క గొప్పతనాన్ని పోరాటపటి మను యావత్ దేశానికి చాటి చెప్పడానికి ఈ పాఠశాలలు వేదికలవుతాయని యావత్ సమాజం గమనించాలి. **విశ్లేషణ : కూనూరు శ్రీనివాస్ గౌడ్.**



# సర్పంచ్‌గా పోటీ చేయడం అంటే కత్తి మీద సాము లాంటిది

- డబ్బులు ఉంటేనే సర్పంచిగా బరిలోకి దిగండి
- స్థాయికి మించి గొప్పలకు పోకండి అప్పుల పాలు కాకండి

**తొలి అక్షరం/మరిపెడ జూన్ 1:** సర్పంచ్ పదవిపై ఆశావహుల కలలు కంటూ పోటీకి దిగేందుకు ప్రయత్నాలు చేస్తున్న అభ్యర్థులు తెలుసుకోవాల్సిన విషయాలు ఏమిటి అంటే గొప్పలకు పోయి అప్పుల పాలవుతూ తిప్పలు పడుతున్న కొంతమంది రాజకీయ ఆశావాహుల కన్నీటి గాథ. పైసా ఖర్చు చేయనిదే అనుచరులు వెంటరారు,సంవత్సరాల కొద్ది సాధిన.. ఒక్కరోజు పెట్టకపోతే.. వాడి నాయకుడి.. బతుకు బస్టాండ్. ఖద్దరు వెనుక కన్నీటి వ్యథ లెన్నో. సర్పంచ్ ఎన్నికలపై గ్రామాల్లో జోరుగా చర్చ..!!చిన్న గ్రామపంచాయతీ అయితే 10 నుండి 20లక్షలు, పెద్ద గ్రామపంచాయతీ అయితే 20 నుండి 30 లక్షలు ఖర్చుపెట్టి సర్పంచ్ గా గెలిచాక..కేంద్ర ప్రభుత్వం ఇచ్చే అరాకోర నిధులతో బుగ్గలు (వీధి దీపాలు) వేయడం,చెడిపోయిన బోర్లనూ రిపేర్ చేయడం, ఉన్న నిధులతో సీసీ రోడ్ వేయడం అదనంగా బోర్లు వేయించడం మోరీలు తీయడం...రాష్ట్ర ప్రభుత్వం నుండి అభివృద్ధికి నిధులు రాక పొద్దుగాల 6 గంటలకు లేసి తయారు అయ్యి...ఎమ్మెల్యే ఇంటికి పోయి రాత్రి పది దాకా ఎమ్మెల్యే ఏ ఊరికి ప్రోగ్రామ్ ఉంది అంటే ఆ ఊరికి పోయి రోజు మొత్తం ఛాయల మీద, సమోసల మీద బతికి రాత్రి పదింటికి ఇంటికి వచ్చి బుక్కె దంత బువ్వ తిని మళ్ళీ తెల్లారి లేచి మల్ల గట్లనే పొంగ పొంగ ఎమ్మెల్యే అబ్బా...ఈ సర్పంచ్ మనోడే మన వర్గమే మన అభిమానే అని ఏ రెండు ఏండ్లకో,మూడు ఏండ్లకో ఒక్క పని ఇస్తే దానికి డిఈ(3%), ఏఈ(5%)ఈఈ(2%) అన్నీ ఐయినంక ఎంబి తీసుకోని గ్రామ కార్యదర్శికి చెక్ కొరకు పొతే 3% నుంచి 6% వరకు డిమాండ్ చేసి తిప్పి తిప్పిపై పర్సంటెజి తీసుకోని చెక్ రాసుకొని ఎస్ టి ఓ కు పొతే దానికి ఫ్రీజింగ్ ఎప్పుడు వస్తాయో తెలువదు....కమిషన్ ఇచ్చి ఒక్క పని సీసీ రోడ్ లేదా ఇంకా ఏదైనా చిన్న పని ఇస్తే దానికి పైసలు బయట నుండి రెండు రూపాయలు కోన్ని గ్రామాల్లో అయితే రూ 5 కు వడ్డికి తెచ్చి ఆ పని చేపించినాక ఆ పని మొత్తం అయ్యాక ఆ పని పైసల కోసం మళ్ళీ ఆఫీసుల చుట్టూ తిరిగి ఏడాదికో వాడిని, వీడిని బతిమిలాడి చేసిన పని పైసలు మంజూరు చేస్కొని మిత్తి తెచ్చిన కాడా కట్టంగా సర్పంచికి మిగిలేది ఎం లేదు. ఇక 5 ఏళ్లలో వచ్చే పండగలకు నవరాత్రులకీ తెల్లారితే ఎవరు ఏమీ అడుగు తారో తేలువది, సచ్చిన సర్పంచ్ బతికినా సర్పంచ్ అలుమగలు కోట్లాడుకున్న సర్పంచ్ పండుగలకు లైట్లు, కనీస వసతులు ఏర్పాటు చేపించడం కోసం జేబుల నుండి సొంత పైసలు తీసి పెట్టడం వాటికి సంబంధించిన బిల్ వస్తే తీసుకోవడం లేకపోతే వదిలెయ్యడం.. తర్వాత ఊరిలో ఉన్న సర్పంచ్ వ్యతిరేక వర్గం వాళ్ళు చేసే తీట పనులు అనగా సర్పంచ్ ల మీద కేసులు పెట్టించడము. వీధి దీపాలు పగల గొట్టడం,




నల్లాల బావి మోటార్ కాలబెట్టడం.. బజారులో మంచి మోరం పోయలేదని పిర్యాదు చేయడం లాంటివి వల్లవాటికి కూడా జేబుల నుండి సొంత పైసలు తీసి పెట్టడం మళ్ళీ రాత్రి ఎవడో ఒకడు తాగి వచ్చి కావాలని సర్పంచిని కుక్క బూతులు తిట్టడం ఇవన్నీ భరిస్తూ... ప్రభుత్వం నుండి పైసలు రాక భూమి ఉన్నోడు భూమి అమ్ముకొని, భూమి జాగా ఆస్తులు లేని వాడు ఎం పని చేస్తలేడు అని జనం చేతిలో తిట్లు తినుకుంటు బతుకుతున్నారు... ఇది తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామ సర్పంచుల రోజువారి 5 ఏళ్ల జీవితం. పరిస్తితి ఇలాగే ఉంటే యువత రాజకీయాల్లోకి ఎలా వస్తది వ్యవస్థలో మార్పు ఎలా తెస్తది. డబ్బులు తీస్కొనిది జనం ఓటు వెయ్యరు.కమిషన్ తీస్కొనిది ఏఈ, డీఈ, ఈఈ ఎంబీ ఇవ్వరు. ఎంబి తెచ్చినంక గ్రామ పంచాయతి కార్యదర్శికి ఉపసర్పచి సిగ్నేచర్ చెక్ పైన పెట్టాలంటే 2% నుంచి 4% వరకు ఇవ్వాలి.. మల్లి ఉపసర్పంచికి 5% ఇవ్వాలి, అప్పుడప్పుడో, పండుగకో, ఎంపీఓ, ఎంపిడిఓ లకి కూడా ముట్టే జెప్పాలే లేకపోతే పల్లెప్రగతిలో మార్కులు ఎయ్యడు.గీసొంటి పరిస్థితిలు పెట్టుకొని ఎలా ఒక ఆత్మభిమానం ఉన్న వ్యక్తి ప్రస్తుత రాజకీయాల్లోకి రాగలడా..? ఇది ప్రస్తుతం రచ్చబండ వద్ద పల్లెల్లో గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా నాయకుల నోట మాటలు.. లోకం గుస,గుస నిజం నిప్పులాంటిది. పనులు చెయ్యక పోతే అధికారులు సస్పెండ్ చేస్తామని బెదిరింపులు, వేధింపులు... ఈ బెదిరింపులకు, వేధింపులకు పధివి పోతాదని భయంతో, బాధతో,పరువు పోతాదాని అప్పులు తెచ్చి పనులు చేసి, అప్పుల వాళ్ళకి అప్పులు కట్టలేక మిత్తిలు కట్టలేక కుటుంబాలకు దూరంగా,ఇటు గ్రామంలోని ప్రజలతో ఉన్నట్టు లేక కుటుంభంతో ఉన్నట్టు లేక ఆప్పుల్లోల్లకు సమాధానము చెప్పలేక మెంటల్ టెన్షన్ లతో షుగర్లు, బీపీలతో అగమై తిరుగుతున్న సర్పంచ్ లము... బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలో బిల్లులు ఇంకా ఇవ్వలేదు.బిజెపి ప్రభుత్వం మాట ఇచ్చింది కానీ ఇంకా మాట నిలబెట్టుకోవట్లేదు, మాట నిలబెట్టుకోవాలని కోరుకుంటున్నాము... ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం నర గడిచిపోతుంది ఎన్నికలు మొత్తం అయ్యి సర్పంచులు ఎంపీటీసీలు అయ్యేలోపు రెండు సంవత్సరాలు గడుస్తాయి వారు పనులు ఎప్పుడు చేయాలి వారు బిల్లులు ఎప్పుడు ఎత్తుకోవాలి మళ్లీ బి ఆర్ఎస్ ప్రభుత్వంలో పని చేసిన సర్పంచ్ల బిల్లులు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎలా వేడుకోవాల్సి వస్తుందో అలాంటి పరిస్థితి మళ్లీ ఏర్పడుతుంది ఇప్పుడు గెలిచిన వారికి బిల్లులు ఏదో అరకొర వస్తాయి తప్పించి మొత్తం వచ్చే పరిస్థితి లేదు ముందస్తు ఎన్నికలు వస్తే ఇంకొక రెండు సంవత్సరాలు మాత్రమే ఉంటుంది ఈ రెండు సంవత్సరాలలో బిల్లులు రాకపోతే మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తుంది అని గ్యారెంటీ లేదు మళ్లీ వచ్చే కొత్త ప్రభుత్వాన్ని ఇలాగే వేడుకోవాల్సి వస్తుంది కాబట్టి ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం పాత బిల్లులను ఇస్తాం అని మాట ఇచ్చింది బిల్లులు ఇవ్వాలని వేడుకున్నాం.ఎద్దు ఏడ్చిన ఎవుసం ఏసుకు రాదు.సర్పంచ్ లను ఏడిపించిన ప్రభుత్వాలు బాగుపడవు. నువ్వు సర్పంచిగా నిలబడాలి ఎవడో నిన్ను నువ్వు నిలబడు నీకేం తక్కువ అని అన్నాడని గొప్పలకు పోకండి పదిమంది మెప్పు కోసం ఆగం కాకండి ఆలోచించండి

# ఘనంగా దివంగత సంగీత విద్వాంసుల సంస్మరణ కార్యక్రమం






- వసుధైక కుటుంబం స్ఫూర్తితో సంగీత మహనీయులకు ఘన నివాళి

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూన్1:** మీరా సంగీత మండలి మా ప్రాంతం నుండి సంగీత ప్రపంచానికి సేవచేసిన మహా నందనులను స్మరించుకోవడానికి ఒక ఘన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ మహా నందనులు మీరా సంగీత మండలి మా ప్రాంతం నుండి సంగీత ప్రపంచానికి సేవచేసిన మహా నందనులను స్మరించుకోవడానికి ఒక ఘన కార్యక్రమాన్ని నిర్వహించింది.ఈ మహా నందనులు కీర్తి శేషులు శ్రీ ముకుందం,కీర్తి శేషులు శ్రీ వెలిడె నరసింహ మూర్తి,కీర్తి శేషులు ఉల్లి రామచంద్రయ్య,కీర్తి శేషులు శ్రీ సలాం,కీర్తి శేషులు మహ్మద్ జాఫర్,కీర్తి శేషులు నూకల నాగేశ్వరరావు,కీర్తి శేషులు నడగౌడ్ హనుమంతరావు,కీర్తి శేషులు సురేశ్ చంద్ర శ్రీవాస్తవ,కీర్తి శేషులు కరి కూర్మనాథ్ అందరూ మన ప్రాంతపు సంగీత ప్రస్థానాన్ని విశేషంగా అలంకరించారు.మీరా సంగీత మండలి "వసుధైక కుటుంబం" అనే సూత్రాన్ని నమ్ముతుంది.మనం మన తల్లిదండ్రులను వార్షిక వర్థంతి సందర్భంలో స్మరించే విధంగా (థడినం, బియ్యం ఇచ్చుకోవడం మొదలైనవి), ప్రతి సంవత్సరం ఈ మహనీయులను కూడా ఆరాధనతో, అత్యంత గౌరవంగా స్మరించుకుంటుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఆ మహనీయుల శిష్యులు పాల్గొంటారు.వారిలో చాలా మంది మన ప్రాంతీయ కళాకారులే.కార్యక్రమం ముగింపు సమయంలో ఒక ప్రస్తుత కళాకారుడు ప్రదర్శన ఇస్తూ, సంగీతాభిమానులను ఆనందపరుస్తాడు.ఈ సందర్భంలో ఆదివారం ప్రఖ్యాత విద్వాన్ శ్రీ రుద్రేష్ భజంత్రి, ఆకాశవాణి ఎ-గ్రేడ్ కళాకారుడు,తన శెహనాయితో శ్రోతలను మైమరిపించారు.కార్యక్రమం అధ్యక్షుడు దీప ప్రజ్వలనంతో ప్రారంభమై, మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పించడం జరిగింది.తన ఆహ్వాన ప్రసంగంలో, అధ్యక్షుడు మా మీరా సంగీత మండలి "వసుధైక కుటుంబం" భావనతో ఈ విధంగా మహనీయులను స్మరించుకోవడం ద్వారా ఒక కుటుంబ సంబంధాన్ని ప్రతిబింబించుతుందని పేర్కొన్నారు. శ్రీ ముకుందం, శ్రీ వెలిడె నరసింహ మూర్తి, లేటు ఉల్లి రామచంద్రయ్య, లేటు శ్రీ సలాం, లేటు మహ్మద్ జాఫర్, లేటు నూకల నాగేశ్వరరావు, లేటు నడగౌడ్ హనుమంతరావు, లేటు సురేశ్ చంద్ర శ్రీవాస్తవ, లేటు కరి కూర్మనాథ్ – అందరూ మన ప్రాంతపు సంగీత ప్రస్థానాన్ని విశేషంగా అలంకరించారు.మీరా సంగీత మండలి "వసుధైక కుటుంబం" అనే సూత్రాన్ని




నమ్ముతుంది. మనం మన తల్లిదండ్రులను వార్షిక వర్థంతి సందర్భంలో స్మరించే విధంగా (థడినం, బియ్యం ఇచ్చుకోవడం మొదలైనవి), ప్రతి సంవత్సరం ఈ మహనీయులను కూడా ఆరాధనతో, అత్యంత గౌరవంగా స్మరించుకుంటుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఆ మహనీయుల శిష్యులు పాల్గొంటారు, వారిలో చాలా మంది మన ప్రాంతీయ కళాకారులే. కార్యక్రమం ముగింపు సమయంలో ఒక ప్రస్తుత కళాకారుడు ప్రదర్శన ఇస్తూ, సంగీతాభిమానులను ఆనందపరుస్తాడు.ఈ సందర్భంలో, ఈ రోజు ప్రఖ్యాత విద్వాన్ శ్రీ రుద్రేష్ భజంత్రి, ఆకాశవాణి ఎ-గ్రేడ్ కళాకారుడు, తన శెహనాయితో శ్రోతలను మైమరిపించారు.మీరా సంగీత మండలి మా ప్రాంతం నుండి సంగీత ప్రపంచానికి సేవచేసిన మహా నందనులను స్మరించుకోవడానికి ఒక ఘన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ మహా నందనులు మీరా సంగీత మండలి మా ప్రాంతం నుండి సంగీత ప్రపంచానికి సేవచేసిన మహా నందనులను స్మరించుకోవడానికి ఒక ఘన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ మహా నందనులు కీర్తి శేషులు ముకుందం,కీర్తి శేషులు శ్రీ వెలిడె నరసింహ మూర్తి, కీర్తి శేషులు ఉల్లి రామచంద్రయ్య, కీర్తి శేషులు శ్రీ సలాం, కీర్తి శేషులు మహ్మద్ జాఫర్, కీర్తి శేషులు నూకల నాగేశ్వరరావు, కీర్తి శేషులు నడగౌడ్ హనుమంతరావు, కీర్తి శేషులు సురేశ్ చంద్ర శ్రీవాస్తవ, కీర్తి శేషులు కరి కూర్మనాథ్ అందరూ మన ప్రాంతపు సంగీత ప్రస్థానాన్ని విశేషంగా అలంకరించారు.మీరా సంగీత మండలి "వసుధైక కుటుంబం" అనే సూత్రాన్ని నమ్ముతుంది. మనం మన తల్లిదండ్రులను వార్షిక వర్థంతి సందర్భంలో స్మరించే విధంగా (థడినం, బియ్యం ఇచ్చుకోవడం మొదలైనవి), ప్రతి సంవత్సరం ఈ మహనీయులను కూడా ఆరాధనతో, అత్యంత గౌరవంగా స్మరించుకుంటుంది.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఆ మహనీయుల శిష్యులు పాల్గొంటారు, వారిలో చాలా మంది మన ప్రాంతీయ కళాకారులే. కార్యక్రమం ముగింపు సమయంలో ఒక ప్రస్తుత కళాకారుడు ప్రదర్శన ఇస్తూ, సంగీతాభిమానులను ఆనందపరుస్తాడు.ఈ సందర్భంలో ప్రఖ్యాత విద్వాన్ శ్రీ రుద్రేష్ భజంత్రి, ఆకాశవాణి ఎ-గ్రేడ్ కళాకారుడు, తన శెహనాయితో శ్రోతలను మైమరిపించారు. కార్యక్రమం అధ్యక్షుడు దీప ప్రజ్వలనంతో ప్రారంభమై, మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పించడం జరిగింది.తన ఆహ్వాన ప్రసంగంలో, అధ్యక్షుడు మా మీరా సంగీత మండలి "వసుధైక కుటుంబం" భావనతో ఈ విధంగా మహనీయులను స్మరించుకోవడం ద్వారా ఒక కుటుంబ సంబంధాన్ని ప్రతిబింబించుతుందని పేర్కొన్నారు. శ్రీ ముకుందం, శ్రీ వెలిడె నరసింహ మూర్తి, లేటు ఉల్లి రామచంద్రయ్య, లేటు శ్రీ సలాం, లేటు మహ్మద్ జాఫర్, లేటు నూకల నాగేశ్వరరావు, లేటు నడగౌడ్ హనుమంతరావు, లేటు సురేశ్ చంద్ర శ్రీవాస్తవ, లేటు కరి కూర్మనాథ్ అందరూ మన ప్రాంతపు సంగీత ప్రస్థానాన్ని విశేషంగా అలంకరించారు.మీరా సంగీత మండలి "వసుధైక కుటుంబం" అనే సూత్రాన్ని నమ్ముతుంది. మనం మన తల్లిదండ్రులను వార్షిక వర్థంతి సందర్భంలో స్మరించే విధంగా (థడినం, బియ్యం ఇచ్చుకోవడం మొదలైనవి), ప్రతి సంవత్సరం ఈ మహనీయులను కూడా ఆరాధనతో, అత్యంత గౌరవంగా స్మరించుకుంటుంది.ఈ కార్యక్రమంలో ముఖ్యంగా ఆ మహనీయుల శిష్యులు పాల్గొంటారు, వారిలో చాలా మంది మన ప్రాంతీయ కళాకారులే. కార్యక్రమం ముగింపు సమయంలో ఒక ప్రస్తుత కళాకారుడు ప్రదర్శన ఇస్తూ, సంగీతాభిమానులను ఆనందపరుస్తాడు.ఈ సందర్భంలో ప్రఖ్యాత విద్వాన్ శ్రీ రుద్రేష్ భజంత్రి, ఆకాశవాణి ఎ-గ్రేడ్ కళాకారుడు, తన శెహనాయితో శ్రోతలను మైమరిపించారు. ఆయన దేశం కొరకు ఎయిర్ ఫోర్స్ లో దాదాపు ఇరవై సంవత్సరాలు పని చేసి తరువాత వస్తాద్ బిస్మిల్లాహ్ ఖాన్ షహనాయ్ వాద్యానికి ఆకర్షితుడై గొప్ప విద్వాంసుడుగా పేరుప్రతిష్టలు గడించడం గమనార్హం. కార్యక్రమం అధ్యక్షుడు దీప ప్రజ్వలనంతో ప్రారంభమై, మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పించడం జరిగింది. తన ఆహ్వాన ప్రసంగంలో, అధ్యక్షుడు మా మీరా సంగీత మండలి "వసుధైక కుటుంబం" భావనతో ఈ విధంగా మహనీయులను స్మరించుకోవడం ద్వారా ఒక కుటుంబ సంబంధాన్ని ప్రతిబింబించుతుందని పేర్కొన్నారు.కార్యక్రమం అధ్యక్షుడు దీప ప్రజ్వలనంతో ప్రారంభమై, మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు సమర్పించడం జరిగింది. తన ఆహ్వాన ప్రసంగంలో, అధ్యక్షుడు మా మీరా సంగీత మండలి "వసుధైక కుటుంబం" భావనతో ఈ విధంగా మహనీయులను స్మరించుకోవడం ద్వారా ఒక కుటుంబ సంబంధాన్ని ప్రతిబింబించుతుందని పేర్కొన్నారు.

# భారీ అక్రమ పచ్చి రొట్ట ఎరువు విత్తనాల గుట్టు రట్టు

**● రూ. 4.5 లక్షల విలువైన విత్తనాలు స్వాధీనం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),జూన్1:** తొర్రూరులో భారీ ఎత్తున అక్రమంగా నిల్వ చేసిన పచ్చి రొట్ట ఎరువు విత్తనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.బ్లాక్ మార్కెట్‌లో విక్రయించేందుకు సిద్ధంగా ఉంచిన సుమారు 63 క్వింటాళ్ల విత్తనాలను పోలీసులు సీజ్ చేయగా వీటి మార్కెట్ విలువ దాదాపు రూ. 4.5 లక్షలు ఉంటుందని అంచనా.ఈ వ్యవహారంలో ఐదుగురిని అరెస్టు చేశారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తొర్రూరులో ఓ వ్యక్తి వ్యవసాయ సంస్థల నుండి అక్రమ మార్గాల్లో పచ్చి రొట్ట ఎరువు విత్తనాలను సేకరించి, వాటిని రైతులకు సబ్సిడీపై పంపిణీ చేయకుండా బ్లాక్ మార్కెట్‌కు మళ్లిస్తున్నాడని సమాచారం అందింది.దీనిపై స్పందించిన తొర్రూరు పోలీసులు వెంటనే దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తులో భాగంగా తొర్రూరులోని సదరు వ్యక్తి ఇంటిపై పోలీసులు దాడులు చేసి, 106 బస్తాల పచ్చి రొట్ట ఎరువు విత్తనాలను (ఒక్కొక్కటి దాదాపు 60 కిలోల బరువు) స్వాధీనం



చేసుకున్నారు.మొత్తం 63 క్వింటాళ్ల విత్తనాలతో పాటు, పంపిణీకి సిద్ధంగా ఉంచిన రెండు ట్రాలీ ఆటోలు కూడా పోలీసుల కస్టడీలో ఉన్నాయి.ఈ విత్తనాలను క్వింటాలుకు రూ. 8వేల చొప్పున తక్కువ ధరకు కొనుగోలు చేసి, నరసరావుపేటలోని ఒక వ్యక్తికి క్వింటాలుకు రూ. 12వేల చొప్పున అధిక ధరకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.ఈ ఘటనపై తొర్రూరు పోలీస్ స్టేషన్‌లో సిఆర్.162/2025 యు/ఎస్ 318(4), 316(2) బిఎన్ఎస్ 2 ఆఫ్ ఈసి యాక్ట్ కింద కేసు నమోదు చేయబడింది.దర్యాప్తు పురోగతిలో ఉంది.**స్వాధీనం చేసుకున్న వివరాలు:** 106 బస్తాల పచ్చి రొట్ట ఎరువు విత్తనాలు (ఒక్కొక్కటి 60 కిలోలు)49 ఖాళీ సంచులు (30 కిలోలు, ప్రభుత్వం జారీ చేసినవి) రెండు ట్రాలీ ఆటోలుఐదుగురు ఇందుతులను అదుపులో తీసుకున్నారు.ప్రస్తుతం పరారీలో ఉన్న ప్రధాన నిందితుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. మహబూబాబాద్ ఎస్పి తొర్రూరు పోలీసులు, ముఖ్యంగా ఎస్ఐ ఉపేందర్ చేసిన మంచి పనిని అభినందించారు. ఈ చర్యతో అక్రమ పచ్చి రొట్ట ఎరువు విత్తనాల వ్యాపారానికి అడ్డుకట్ట పడుతుందని పోలీసులు ఆశాభావం వ్యక్తం చేశారు.




# స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

**● సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి..**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జిల్లా బ్యూరో జూన్ 1:** ముడుపుగల్ గ్రామంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ 16 వ గ్రామ మహాసభ ను పోలగాని శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క మహాసభ కు ముఖ్యఅతిధిగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి అజయ్ సారధి రెడ్డి హాజరై మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ అధ్యర్థులను గెలిపించండి అని పిలుపునిచ్చారు నిత్యం ప్రజలకు అందుబాటులో వుంటూ స్థానిక సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహిస్తు ప్రజాక్షేత్రం లో ఉంటున్న వారిని ఆదరించాలని అన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శికంగా ప్రజలకు అందేవిదంగా చొరవ తీసుకోవాలని అన్నారు సిపిఐ మండల కార్యదర్శి తండా సందీప్ మండల నిర్మాణ బాద్యులు కాట్లోజు పాండురంగచారి, సిపిఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్, భానోత్ లింగ్య నాయక్, తండా సతీష్, జుజ్జురి సాయి, గుణగంటి శేఖర్, ఏడెల్లి కృష్ణ, పిరినకి అప్పయ్య, తండా మునందర్, జుజ్జురి గురుస్వామి, బానోత్ వినోద్ పాల్గొన్నారు..

# వైభవంగా ముగుసిన నాయిని టి 10 క్రికెట్ టోర్నమెంట్

**● మొదటి విజేతగా కాజీపేట సురేష్ టీమ్,రెండో విజేతగా నిలిచిన అలంకార్ ఫిరోజ్ టీమ్..**

**● విజేతలకు కప్ ,బహుమతులను అందించిన ఎమ్మెల్యే నాయిని**



**తొలి అక్షరం/హనుమకొండ, జూన్ 1 :** నాయిని విశాల్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గడిచిన 14 రోజులుగా నిర్వహించిన NAINI T-10 లీగ్ ఫైనల్ మ్యాచ్ సందర్భంగా ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. 14 రోజుల పాటు నిర్వహించిన ఈ క్రికెట్ పోటీలలో మొత్తంగా 176 టీమ్ లు పాల్గొన్నాయని గెలిచిన వారిని ఓడిన టీమ్ సభ్యులు స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని ఎమ్మెల్యే నాయిని కోరారు. రాజకీయాలకు అతీతంగా ఈ టోర్నమెంట్ రెండో సీజన్ ను విజయవంతంగా నిర్వహించామని, పాల్గొన్న ప్రతి ఒక్కరు విజేతలుగా నిలిచారని అన్నారు.నేడు జరిగిన ఈ కార్యక్రమం ద్వారా నాయిని విశాల్ రెడ్డి ఆత్మకు శాంతి కలుగుతుందని అన్నారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా బడిన టీమ్ నాయిని నిర్వాహక బృందాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని అభినందించారు.ఫైనల్ లో తలపడిన రెండు జట్లు అలంకార్ ఫిరోజ్, కాజీపేట సురేష్ ల మధ్య జరిగిన మ్యాచ్ కాజీపేట సురేష్ టీమ్ ప్రథమ స్థానంలో నిలిచి కప్ తో పాటు రూ.100000/- ల బహుమానం ఎమ్మెల్యే చేతుల మీదుగా అందుకున్నారు. రెండో విజేతగా నిలిచిన అలంకార్ ఫిరోజ్ టీమ్ కప్ రూ.50000/-ల బహుమతిని అందజేశారు.ఈ కార్యక్రమలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె అల్లుడు డా.శ్రీ గోదా విష్ణు వర్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 1:** కాలాన్ని,నన్ను గిర్రున వెనక్కి గుంజుకుపోతది.. ఆ రోజులకు మర్లబడి తిరగబడ్డ ఆ ఉద్యమ రోజులకు మళ్ళీ జీవం పోస్తది.. బలవంతపు కౌగిలింతలో ఊపిరి ఆగుతున్న నా ప్రాంత విముక్తి పోరాటాన్ని నా కళ్ళ ముందు ప్రత్యక్షం చేస్తుంది.. నిధుల దోపిడి నీళ్ల దోపిడి కొలువుల దోపిడి కళ్ళ ముందు కనిపిస్తుంటే.. ఆత్మగౌరవం ఆంధ్రోళ్ళ పాదాల కింద నలిగిపోతుంటే సహించని నా,మా పోరాటం గుర్తుకొస్తుంది చరిత్ర గుర్తుకొస్తుంది.. ఇక్కడ,అక్కడ గద్దె మీద కూసున్నోళ్ళు ఎంగిలి మెతుకులకు ఆశపడే మా నాయకులకు తాయిలాల ఆశ చూపి సామాన్యుడి పొంగే ఆవేశాన్ని రగులుకుంటున్న తిరుగుబాటును స్కీములనీ ఒప్పందాలనీ కల్లబొల్లి ముచ్చట్లతో నీరుగార్చి బానిసత్వానికి జై కొట్టడానికి సిద్ధపడేట్లు చేసిన ఆ చరిత్ర గుర్తుకొస్తుంది. రోడ్ల మీది వంటావార్పులు బంతి భోజనాలు మానవహారాలు.. పట్టాల మీది నిరసనలు రైల్ రోకోలు రాస్తా రోకోలు.. దిష్టి బొమ్మల దహనాలు చెప్పుల దండలు గాడిద ఊరేగింపులు అర్ధనగ్న ప్రదర్శనలు.. అన్నీ గుర్తుకొస్తయ్.. జూన్ 2 రాగానే అన్నీ గుర్తుకొస్తయ్.. డిసెంబరు అనుకూల ప్రకటన ప్రతికూల ప్రకటన జాకుల ఉద్భవం సబ్బండ వర్గాల జై తెలంగాణ నినాదాలు పోలీసు దెబ్బలు పోలీసు స్టేషన్లు జైలు బ్యారకులు మిలియన్ మార్చులు సాగరహారాలు అసెంబ్లీ ముట్టడులు అన్నీ యాదికొస్తయ్.. దశాబ్దాల కల నిజమైన సందర్భం తెలంగాణ రాష్ట్రం ఎర్పడ్డ ఆనంద క్షణాలు అన్నీ యాదికొస్తయ్.. జూన్ 2 న అన్నీ యాదికొస్తయ్..

**– డాక్టర్ ఫిరోజ్ కాకతీయ యూనివర్సిటీ వరంగల్**

# మృతుడి కుటుంబానికి ఆసరాగా నిలిచిన యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు బిర్రు రాజు



**తొలి అక్షరం/హనుమకొండ, జూన్ 1 :** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధిలోని నల్లబెల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు బిర్రు సమ్మయ్య ఇటివల మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశాల మేరకు ఆదివారం వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బిర్రు రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆర్థిక సాయం కింద 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా బిర్రు రాజు మాట్లాడుతూ.. బాధితుని కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఎమ్మెల్యే సహకారంతో అన్ని విధాల తోడుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్ అదేవిధంగా నల్లబెల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఇందిరమ్మ కమిటీ బిర్రు చంద్రయ్య, బిర్రు యాకయ్య, సంపత్ రెడ్డి, మరుపట్ల ప్రశాంత్, చిన్నబోయిన వెంకన్న, మంద నిరంజన్, సదానందం, దొడ్డల వీరస్వామి, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3 నుండి రెవెన్యూ సదస్సులు

**- బయ్యారం తహశీల్దార్ నాగరాజు**



**తొలి అక్షరం/బయ్యారం, జూన్ 1:** మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో జూన్ 3 నుంచి 13వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ని ర్వహించనున్నట్టు తహ సీల్దార్ సిహెచ్.నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన భూ భారతి చట్టం అమలులో భాగంగా గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గ్రామ రైతులు ఏవైనా భూ సమస్యలు ఉన్నట్లయితే రెవెన్యూ అధికారులకు అర్జీలను అందించి సమస్యను పరిష్కరించుకోవాలని, ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.



# ఫ్రెండ్లీ మ్యాచ్ సిరిసిల్ల వెర్సెస్ గంగాధర మ్యాచ్‌లో గెలుపొందిన గంగాధర టీమ్

**తొలి అక్షరం/గంగాధర, జూన్ 1:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల కేంద్రంలో గత నలభై రోజులుగా జరుగుతున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ లో భాగంగా ఈరోజు నిర్వహించిన ఫ్రెండ్లీ మ్యాచ్ లో సిరిసిల్ల జట్టు పైన గంగాధర జట్టు విజయం సాధించింది.ఈమ్యాచ్ కి కప్స్ స్పాన్సర్ చేసిన గంగాధర ఉపసర్పంచ్ గాలిపెల్లి శ్రీనివాస్. పాల్గొన్న.యువనాయకుడు తాగూర్, క్రికెట్ కోచ్ గంట విజయ్, కట్ల శ్రీనివాస్,మనోజ్, నరేష్, ప్రణయ్,రాంకీ,శ్రీకాంత్,సిరిసిల్ల క్రికెట్ కోచ్ సాయి కుమార్,క్రీడాకారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహా ఆవిష్కరణ మహోత్సవానికి ఎమ్మెల్యే కు ఆహ్వానం

**- రామేశ్వరంబండ అంబేద్కర్ సంఘం**





**తొలి అక్షరం/సంగారెడ్డి, జూన్ 1:** సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల పరిధిలోని రామేశ్వరంబండ వీకర్ సెక్షన్ కాలనీలో ఈ నెల 6వ తేదీన నిర్వహించ తలపెట్టిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని కోరుతూ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డికి ఆహ్వాన పత్రికను అందించిన అంబేద్కర్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు. భవిష్యత్తు తరాలకు మహనీయుల ఆశయాలను అందించాలన్న లక్ష్యంతో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆయన నిర్వాహకులను అభినందించారు. హాజరైన గ్రామ మాజీ సర్పంచ్ అంతిరెడ్డి, అంబేద్కర్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ పాలనలో దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగాయి

**- నల్లు సుధాకర్ రెడ్డి**

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు**

**తొలి అక్షరం/మహబూబాబాద్ జూన్ 01:** మోడీ 11 ఏళ్ల పాలనలలో దేశంలో ఆర్థిక అసమానతలు మునుపెన్నడూ లేని విధంగా విపరీతంగా పెరిగిపోయాయని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు సిపిఐ చిన్నగూడూరు మండల మూడవ మహాసభ మండల కేంద్రంలో జరగగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఆదాని అంబానీ లాంటి కార్పొరేట్ కంపెనీలకు దాసోహమై ప్రజల సంపదను దోచుపెడుతూ ఒక్క శాతం ధనవంతుల చేతిలో 45 శాతం సంపద కేంద్రీకృతమై ఆకలి దారిద్రం నిరుద్యోగిత అనారోగ్యం మునుపెన్నడూ లేని విధంగా పెరిగిపోయాయని ఆరోపించారు సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా క్షేత్రస్థాయిలో కార్యకర్తలు క్రియాశీలకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు సిపిఐ మండల కార్యదర్శి గారు మూడవసారి గంజి శేషాద్రి రెడ్డి సహాయ కార్యదర్శిగా దొంతు స్టాలిన్ లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది ఈ మహాసభ లో సిపిఐ సీనియర్ నాయకులు రామడుగు బ్రహ్మం, పోలేపాక వెంకన్న, ఒగ్గుల వెంకన్న, కందుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

